

# జగనాసుర వధ

## ఎందుకు?

హింసించటం, హింసను ప్రేరేపించటం, హింసకు గురైనవారి బాధలను చూసి పైశాచిక ఆనందం పొందడం - ఒక విపరీత మానసిక స్థితి. ఈ గుణాన్ని ఆంగ్లంలో 'సైకోయిజం' అంటారు. అలా ప్రవర్తించేవారిని 'సైకో' అంటారు. ఈ విధమైన మానసిక స్థిమితం లేనివారు చట్టసభల్లో కొనసాగటానికి అనర్హులని భారత రాజ్యాంగం స్పష్టం చేసింది. గత ఐదేళ్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి మాట, చేతల్లో ఈ మానసిక వైపరీత్యం స్పష్టమైంది. భయం, పక్షపాతం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు మంచి చేస్తానని ప్రమాణస్వీకారం చేసిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి వాస్తవంలో ఇందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరించారు. ఇదికూడా సైకోయిజం పరిణామమే. దీంతో రాష్ట్రం, ప్రజలు పలు విధాలుగా కష్ట నష్టాలకు గురయ్యారు. అటువంటి ముఖ్యమంత్రి పాలన నుండి విముక్తి కోసం రాష్ట్ర ప్రజలు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

ప్రజల ఈ ఆకాంక్ష నెరవేరాలంటే.. రాష్ట్రంలో ఐదేళ్లుగా సాగుతున్న సైకో పాలన ముగియాలంటే జగనాసుర వధ అనివార్యం. దీనికి ముహూర్తం మే 13. ఆలోచించండి.. చేయి చేయి కలిపి కదం తొక్కండి.

***ఇక మిగిలింది 18 రోజులే!***





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


సైకోని తరిమికొడితేనే..
**పేద బతుకుల్లో వెలుగు**
రైల్వేకోడూరు కూటమి సభలో
తెదేపా అధినేత చంద్రబాబు

వైసీపీ పాలనతో
ప్రజలు విసిగిపోయారు
- పవన్ కళ్యాణ్

4

## జగన్‌రెడ్డి నిర్వాకాలపై
# కూటమి ఛార్జ్‌షీట్



- ముఖ్యమంత్రి అక్రమార్జన రూ.8 లక్షల కోట్లు
- ధరలు, పన్నులు, అప్పులతో ప్రతి కుటుంబంపై రూ. 10 లక్షల భారం
- నాసిరకం జే బ్రాండ్ మద్యంతో లక్షలాది మందికి అనారోగ్యం, 30 వేల మంది ప్రాణాలు బలి
- పది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.75 వేల కోట్ల భారం
- ఇసుక దోపిడీతో 40 లక్షల మంది ఉపాధికి ఎసరు
- వందకు పైగా సంక్షేమ పథకాల రద్దు
- మరోసారి మోసపోవద్దని ప్రజలకు హితవు
- జగన్‌రెడ్డి దోపిడీ, చట్టాల ఉల్లంఘనను ఎండగట్టిన కూటమి
- హామీల అమలు వైఫల్యంపై నిలదీత
- 50 ఆరోపణలతో 36 పేజీల ఛార్జ్‌షీట్

3

## మొదలైంది..
# ప్రజా తిరుగుబాటు!

- జగన్‌రెడ్డి కొట్టుకు పోవడం ఖాయం
- డ్రామాల కంపెనీ వైసీపీకి తాళం పడక తప్పదు
- కూటమి ఎన్నికల ప్రచార సభలో బాబు, పవన్ పిలుపు

2




85
## కౌంట్‌డౌన్ కామెంట్రీ



కడపలో ముఖ్యంగా పులివెందులలో జగన్ బాగోతాన్ని తూర్పారబడుతున్న చెల్లెళ్లపై ఆగ్రహాన్ని నియంత్రించుకోలేని జగన్ అనుచిత వ్యాఖ్యలకు దిగాడు. 'పసుపు చీరలు కట్టుకుని..' అంటూ చెల్లి షర్మిలపైనే చెత్త కమెంట్‌కు దిగజారారు ముఖ్యమంత్రి జగన్.

చెల్లి కట్టు బొట్టు పైన
ముఖ్యమంత్రి కామెంట్లు!!
సంస్కృతినీ చెరబట్టిన
రాజకీయ విషపు తిట్లు..!!

పసుపైనా పచ్చయినా
శుభకరమే జలగన్నా..!
నీ బుర్రలో 'నీలి'సారం
కరుడుగట్టె గదరన్నా!!

అక్కలంటు అమ్మలంటు
ఆడబిడ్డె ప్రాణమంటు!
పెదవులపై ప్రేమజూపి
విషమంతా చిమ్ముతుందు!!

వికృతమూ.. విధ్వంసము
జలగన్నొక ప్రత్యేకము..
తల్లి చెల్లి అనురాగము
పట్టనట్టి.. వ్యక్తిత్వము!?

-మహాదేవ

## అప్పుల కోసం జగన్ తప్పుడు లెక్కలు

ఫేక్ అభివృద్ధిని ఆధారాలతో
ఎండగట్టిన తెదేపా నేత విజయ్‌కుమార్

ఏడాదిలోనే జీఎస్‌డీపీ వంద శాతం పెరిగిందని కేంద్రానికి తప్పుడు సమాచారం

- వివరాలు 6 పేజీలో..

## ఏపీలో ముగిసిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

- ఎంపీ స్థానాలకు 555 మంది
- ఎమ్మెల్యే స్థానాలకు 3084 మంది అభ్యర్థులు

- వివరాలు 3 పేజీలో..

## ట్యాంకర్లతో తాగునీటి సరఫరాను
# అనుమతించాలి

ఎన్నికల కోడ్ పేరుతో అడ్డుకోవద్దని కలెక్టర్‌కు లోకేష్ వినతి

- మంగళగిరిలో తాగునీటి సమస్య పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైంది
- రెండేళ్లుగా ట్యాంకర్ల ద్వారా టీడీపీ తాగునీరు అందిస్తోంది
- మానవతా దృక్పథంతో కొనసాగింపునకు అనుమతివ్వాలి

- వివరాలు 5 పేజీలో..

## జగన్ స్వార్థ ప్రయోజనాలే చూసుకున్నారు

- కేంద్రం ఇచ్చిన వేల కోట్ల నిధులను దారి మళ్లించారు
- కేంద్రమంత్రి పీయూష్ గోయల్ విమర్శలు

9



నిస్సారంగా సాగిన
## జగన్ బస్సుయాత్ర

- అసత్యాలతో ఊకదంపుడు ఉపన్యాసాలు
- సభలు జరుగుతుండగానే జనం నిష్క్రమణ

7

## ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేలా చూడాలి

- సీఈఓకు టీడీపీ నేతల వినతి

8

## నేడే రెండో దశ పోలింగ్

13 రాష్ట్రాల్లో 88 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు

19

# జగన్ దెబ్బతో రోదిస్తున్న సమాజం!

జగన్ మార్క్‌తో నూతన సమాజం ఆవిష్కృతమైందని, ఆ సమాజమే జగన్‌కు రెండోఛాన్స్ ఇవ్వటానికి సిద్ధంగా ఉందంటూ -వైసీపీ భక్త భజన బృందం రాష్ట్రంలో కొత్త గత్తర లేపుతోంది. ఇచ్చిన ఒక్క ఛాన్స్‌నే -దోపిడీకి లైసెన్స్‌గా భావించి నవ్యాంధ్రను నలిపేసిన జగన్‌కు.. మరో ఐదేళ్ల ఛాన్సిస్తే ఊరక ఉంటారా? నవ సమాజం మాట దేవుడెరుగు.. ఉన్న సమాజం ఉనికినీ పీకేస్తాదనటానికి రాష్ట్రంలో కనిపించే రోదనా దృశ్యాలే నిలువెత్తు సాక్ష్యాలు. జగన్ దెబ్బకు సమాజం బోరున విలపిస్తోంది.!

6





# మొదలైంది.. ప్రజా తిరుగుబాటు!

- ◆ జగన్‌రెడ్డి కొట్టుకు పోవడం ఖాయం
- ◆ డ్రామాల కంపెనీ వైసీపీకి తాళంపడక తప్పదు
- ◆ కూటమి ఎన్నికల ప్రచార సభలో బాబు, పవన్ పిలుపు

- మళ్లీ జగన్ వస్తే ఆస్తులూ కొల్లగొడతాడు
- గాలేరు -నగరి పూర్తిచేసి కృష్ణా జలాలిస్తా
- రాజంపేటలో మెడికల్ కాలేజీ: చంద్రబాబు
- యువత తలచుకుంటే మార్పు సాధ్యం
- ఇసుక తవ్వకాలతో డ్యాము కూల్చేశారు
- వైసీపీని పాతాళానికి తొక్కేద్దాం: పవన్ కల్యాణ్
- కూటమి సభకు పోటెత్తిన జనకెరటం



రాజంపేట (చైతన్యరథం): రాష్ట్రంలో అన్నిచోట్ల నుంచీ వైసీపీ ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు మొదలైంది. మహెూద్భుతమైన ప్రజా తిరుగుబాటులో జగన్‌రెడ్డి కొట్టుకుపోవడం ఖాయం. కూటమి కొట్టే దెబ్బతో డ్రామాల కంపెనీ వైసీపీకి తాళంపడటం ఖాయమని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా రాజంపేటలో నిర్వహించిన కూటమి ఎన్నికలప్రచార బహిరంగసభలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ సంయుక్తంగా మాట్లాడారు. ప్రజాకంటకపాలన సాగించిన వైకాపా ప్రభుత్వాన్ని పాతాళానికి తొక్కేద్దామని, కూటమి ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని అగ్రనేతలు పిలుపునిచ్చారు. అశేష జనాన్ని ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ - పొరబాటున మళ్లీ జగన్ అధికారంలోకి వస్తే ఆస్తులు దోచేస్తాడని చంద్రబాబు హెచ్చరించారు. ఒంటిమిట్ట చేనేత కార్మికుడు సుబ్బారావు భూమిని వైసీపీ మూకలు కబ్జాచేసి, కుటుంబం ఆత్మహత్యకు కారణమైందని చంద్రబాబు వివరించారు. కుమార్తె లక్ష్మీప్రసన్న హైదరాబాద్‌లో ఉండటంతో బతికిందని, ఆమెకు తెలుగుదేశం పార్టీ ఐదు లక్షలు ఆర్థిక సాయం అందించి ఆమె బాగోగులకు బాధ్యత తీసుకుందని వివరించారు. వైకాపా భూదందాలతో అన్యాయానికి గురైన కోవూరి లక్ష్మీ ఢిల్లీకి వెళ్లి ఇండియా గేటు వద్ద బొటన వ్రేలు కోసుకున్న ఉదంతాన్ని గుర్తుచేస్తూ -ప్రజల జీవితాలు బాగుపడాలంటే వైసీపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

### అన్నమయ్య ప్రాజెక్టు పూర్తి చేసి రైతులను ఆదుకుంటాం:

కూటమి ప్రభుత్వం రాగానే అన్నమయ్య ప్రాజెక్టును బాగు చేసి బాధితులను ఆదుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. వైసీపీ దొంగలు పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డి ఇసుక తవ్వకాల కారణంగా అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 40మంది చనిపోతే ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా ఒక్కొక్కరికి లక్ష ఆర్థిక సహాయం ఇచ్చామన్నారు. జగన్‌రెడ్డి ఎవ్వరినీ ఆదుకోలేదన్నారు. కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టుకు దిక్కులేదు కానీ మూడు రాజధానులు కడుతానంటున్నాడని బాబు ఎద్దేవా చేశారు. డ్యామ్ కొట్టుకుపోవడానికి కారణమైన పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డిని చిత్తుగా ఓడించాలని బాబు పిలుపునిచ్చారు. ఎక్కడైనా ప్రజాభిప్రాయం మేరకే పాలన జరగాలి. రాజకీయ అనుభవం ఉన్న కుటుంబం కిరణ్‌కుమార్ రెడ్డిది. పరస్పరం పాలకపక్ష ప్రతిపక్షంలోవున్న సందర్భాలు ఉన్నాయి. కాని, జగన్‌లాంటి ముఖ్యమంత్రిని ఇద్దరం ఎక్కడా చూడలేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పేదలకు రెండు.. మూడు సెంట్లు ఇంటి జాగా ఇచ్చి, ఇళ్లు కట్టించి ఇస్తామని, గాలేరు-నగరి కాలువ పూర్తి చేసి కృష్ణా జలాలు తీసుకొస్తామని, ఏప్రిల్ నుంచే పింఛను రూ.4వేలు ఇంటి వద్దే ఇస్తామని, 3 నెలల బకాయిలు జులైలో ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. తెదేపా మద్దతుదారుల పింఛన్లు వైసీపీ తీసేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అధికారంలోకి రాగానే అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఐదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాలు, ఉద్యోగం వచ్చే వరకు రూ.3వేల నిరుద్యోగ భృతి, ప్రతీ రైతుకు అన్నదాత కింద ఏడాదికి రూ.20 వేలు ఇస్తామన్నారు. రైతుల కోసం అన్నమయ్య ప్రాజెక్టును పూర్తి చేస్తామని, బాధితులకు నష్టపరిహారం ఇస్తామని, పునరావాసం కల్పించి ఆదుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

### రాజంపేటలో మెడికల్ కాలేజీ కట్టిస్తాం

రాజంపేట జిల్లా కేంద్రమైతే మెడికల్ కాలేజీ వస్తుంది. ఇక్కడ ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. రాజంపేటను ఒక మంచి నగరంగా తీర్చిదిద్దే బాధ్యత మాది. అన్నమయ్య, పింఛా ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. మాచుపల్లి బ్రిడ్జి పూర్తిచేస్తాం. ఓబిలి- టంగుటూరు హైలెవల్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తాం. జర్రికోన ప్రాజెక్టు పూర్తిచేసి సుండుపల్లి మండలానికి త్రాగునీరు, సాగునీరు ఇస్తాం, గాలేరు- నగరి కాలువలు పూర్తిచేసి కృష్ణా జలాలను తీసుకొస్తాం. విభజన తర్వాత ఒంటిమిట్టను బ్రహ్మాండంగా అభివృద్ధి చేశాం. బ్రహ్మాండమైన రామాలయాన్ని కట్టామని చంద్రబాబు హామీలిచ్చారు.

### మహాశక్తితో మహిళలను ఆదుకుంటాం

మహాశక్తితో ఆడబిడ్డ నిధికింద నెలకు రూ.1500 ఇస్తామని,తల్లికి వందనంకింద ప్రతీబిడ్డకు ఏడాదికి రూ.15వేలు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మందికి ఇస్తామని బాబు వివరించారు. డ్వాక్రా సంఘాలకు రూ.10లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లో కోడికత్తి డ్రామా, ఇప్పుడు గులకరాయి డ్రామాతో జగన్ వస్తున్నాడు. గులకరాయి గాయం రోజురోజుకు పెద్దదవు తోందని ఎద్దేవా చేస్తూ.. ఎన్నికల్లో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి దొంగ గాయానికి మీరే చికిత్సచేయాలి అని ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. కిరణ్‌కుమార్‌రెడ్డి చాలా అనుభవజ్ఞుడని, బాలసుబ్రమణ్యం మీ అభిమాన నాయకుడు పాలకొండ రాయుడి కుమారుడని పరిచయం చేస్తూ, ఇద్దరిని మంచి మెజారిటీతో గెలిపించాలని చంద్రబాబు కోరారు.

**వైకాపాని పాతాళానికి తొక్కేద్దాం - పవన్**



వైకాపా ప్రభుత్వాన్ని పాతాళానికి తొక్కేద్దామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ జగన్ సర్కారుపై తీవ్రస్వరంతో విరుచు కుపడ్డారు. రాష్ట్రాన్ని సుభిక్షం చేసుకోవడానికి కూటమి ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని సూచించారు. ఉమ్మడి సభలో పవన్ మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి తీసుకొచ్చిన రౌడీయిజం, ఫ్యాక్షనిజం అంతం కావాలంటే కూటమి ప్రభుత్వం రావాలన్నారు. "రాజ్యాధికారం కొన్ని కుటుంబాల చేతుల్లోనే ఉంది. ఇది మారాలి. ఓడిపోతామని తెలిసి జగన్ 70 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చారు.అందులో రాజంపేట మొదటిది. సారా వ్యాపారం చేసుకునే మిథున్‌రెడ్డి నేను పోటీ చేస్తున్న పిఠాపురం వచ్చి నన్ను ఓడిస్తారట. యువత తలచుకుంటే మార్పు ఎందుకు రాదు? పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డిని ఎదుర్కొనే గుండెబలం యువతకు లేదా?అని పవన్ ప్రశ్నించారు.ఉపాధి అవకాశాలు లేక యువత రోడ్లపై తిరుగుతున్నారని, సంపదంతా పెద్దిరెడ్డి, ఆయన సోదరుడి కుమారుడు మిథున్‌రెడ్డి వద్దే ఉండిపోయిందన్నారు. అన్నమయ్య డ్యామ్ ప్రమాదంలో ఉందని ముందే హెచ్చరించినా, డ్యామ్‌లో ఇసుక తోడేయుడంవల్ల 40మంది చనిపోయిన ఘటనన్ని గుర్తు చేశారు. డ్యాము కొట్టుకు పోతున్నా పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డి పట్టించుకోలేదని, ప్రశాంతంగా మద్యం వ్యాపారం చేసుకున్నారని దుయ్యబట్టారు. రాజంపేట ప్రాంతానికి పరిశ్రమలు తెచ్చుకోవాల్సిన అవసరం ఉందని పవన్ నొక్కిచెబుతూ, ఇక్కడి ముఠా నేతలు రూ.10వేల కోట్ల జీఎస్టీ ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విధ్వంసానికి గురైన ఆంధ్ర రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాలంటే -కూటమిని గెలిపించుకోవటం ఒక్కటే మార్గమని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

# జగన్‌రెడ్డి నిర్వాకాలపై కూటమి ఛార్జ్‌షీట్

- ముఖ్యమంత్రి అక్రమార్జన రూ.8 లక్షల కోట్లు
- ధరలు, పన్నులు, అప్పులతో ప్రతి కుటుంబంపై రూ.10 లక్షల భారం
- నాసిరకం జే బ్రాండ్ మద్యంతో లక్షలాది మందికి అనారోగ్యం, 30 వేల మంది ప్రాణాలు బలి
- పది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.75 వేల కోట్ల భారం
- ఇసుక దోపిడీతో 40 లక్షల మంది ఉపాధికి ఎసరు
- వందకు పైగా సంక్షేమ పథకాల రద్దు
- మరోసారి మోసపోవద్దని ప్రజలకు హితవు
- జగన్‌రెడ్డి దోపిడీ, చట్టాల ఉల్లంఘనను ఎండగట్టిన కూటమి
- హామీల అమలు వైఫల్యంపై నిలదీత
- 50 ఆరోపణలతో 36 పేజీల ఛార్జ్‌షీట్



అమరావతి, చైతన్యరథం: జగన్ రెడ్డి ఐదేళ్లలో చేసిన అవినీతి అక్రమాలను ఎత్తి చూపుతూ, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన వైనాన్ని తెలియజేస్తూ సుమారు 50 అంశాలతో వైసీపీ ప్రభుత్వంపై ఎన్డీయే నేతలు ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిన జగన్ మరోసారి ప్రజలను మోసగించేందుకు నేడు ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించబోతున్నాడని, ఈ నేపథ్యంలో ఈ ఐదేళ్ల పనితీరుపై తాము 36 పేజీలతో ఛార్జిషీటు విడుదల చేసినట్లు ఎన్డీయే నేతలు తెలిపారు. మరోసారి జగన్‌ను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర ప్రజలకు హితవు చెప్పారు. గురువారం టీడీపీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివశంకర్, బీజేపీ రాష్ట్ర ఎన్నికల సమన్వయ కర్త పేరాల శేఖర్‌రావు, టీడీపీ ఆఫీసు కార్యదర్శి పి.అశోక్‌బాబు, జనసేన అధికార ప్రతినిధి పి.గౌతమ్, బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్‌లు ఛార్జ్‌షీట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో ధరలు, పన్నులు, ఛార్జీలు అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై రూ. 10 లక్షల భారాన్ని జగన్‌రెడ్డి మోపాడని చెప్పారు. ల్యాండ్, శాండ్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం, రేషన్ బియ్యంలలో రూ.8 లక్షల కోట్లు కొట్టేశారని, ఇసుక ధరలు నాలుగు రెట్లు పెంచి 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల ఉపాధి దెబ్బతీశారని విమర్శించారు. భవన నిర్మాణ రంగం కుదేలై 125 వృత్తులు, వ్యాపారాలు నష్టపోయాయని, అన్న క్యాంటీన్లు మూసేసి పేదల కడుపు కొట్టారని, పండుగ కానుకలు, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, చంద్రన్న బీమా లాంటి టీడీపీ ప్రవేశపెట్టిన 100 సంక్షేమ పథకాలు రద్దు చేశారని తెలిపారు. అమ్మఒడికి రూ. 13 వేలిచ్చి, నాన్న బుడ్డిలో లక్ష కొట్టేస్తూ పేదలని మోసం చేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు రూ.లక్ష కోట్లు దారి మళ్ళించారని చెప్పారు. ల్యాండ్, శ్యాండ్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం, రేషన్ బియ్యంలో జగన్‌రెడ్డి 8 లక్షల కోట్లు కొట్టేశాడని తెలిపారు.

### మేనిఫెస్టో అమలుపై పచ్చి అబద్ధాలు

మేనిఫెస్టో 99.5% అమలు చేశానని పచ్చి అబద్ధాలు చెబుతున్నాడని ధ్వజమెత్తారు. మద్య నిషేధం చేశాకే ఓట్లు అడుగుతా, విద్యుత్ చార్జీలు తగ్గిస్తా, మెగా డీఎస్సీ ఇస్తా సిపిఎస్ రద్దు చేస్తా అంటూ ఇలా 85% హామీల అమలుపై మాట తప్పారని చెప్పారు. అమరావతి నిర్మాణం పై మాట తప్పడమే కాక.. దుష్ప్రచారం చేయించాడని చెప్పారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీనిచ్చి వాస్తవంలో పరిశ్రమలపై దాడులు చేసి పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి యువత ఆశలపై నీళ్లు చల్లారని అన్నారు.

మద్యపాన నిషేధం అమలు చేస్తానని హామీఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత విషపూరిత మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాలు పాడుచేసి 30 వేల మహిళల మాంగల్యాలను మంట గలిపారని ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చాక విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తానని చెప్పి ఈ ఐదేళ్లలో పది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.75 వేల కోట్ల భారాలు మోపారని తెలిపారు. పోలవరాన్ని 2021 డిసెంబర్ కల్లా పూర్తి చేస్తానని హామీనిచ్చి తన కమీషన్ల కోసం ప్రాజెక్ట్‌ను పూర్తిగా నిర్వీర్యం చేశారని విమర్శించారు.

### ప్రజల ప్రాణాలు తీసిన జగన్ రెడ్డి

నా ఎస్సీలు, ఎస్టీలు, నా బీసీలు, నా మైనార్టీలు అంటూనే వారిపై ఎన్నడూ లేనంతగా దమనకాండ సాగించారని.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను 600 మందిని హత్య చేశారని తెలిపారు. చిన్నారులను గొడ్డలితో క్రూరంగా నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతున్నాడని అన్నారు. ఎంపీ రఘురామ కృష్ణంరాజును కస్టోడియల్ టార్చర్ చేశారని, ఇసుక మాఫియాకు అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 42 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారని తెలిపారు. జగన్‌రెడ్డి పాలనలో 32వేల మంది యువతులు అదృశ్యమైపోయారని చెప్పారు.

రుషికొండను బోడిగుండు కొట్టించడమే కాక విశాఖలో రూ.40 వేల కోట్ల భూములు కబ్జాలు చేశారని, 14 లక్షల అసైన్‌మెంట్ భూములు కబ్జా చేశారని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా ప్రైవేట్ భూముల కబ్జాకు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కావాలని పింఛన్ల పంపిణీ ఆలస్యం చేసి అవ్వ, తాతల మరణాలకు కారకుడై శవ రాజకీయాలు చేస్తున్నాడని అన్నారు. రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్ క్యాపిటల్ గా మార్చి యువతను నిర్వీర్యం చేశారని, ప్రార్థనా మందిరాలు, విగ్రహాలు, రథాలపై దాడులు చేసిన నేరస్థుల్ని అరెస్టు చేయడంలో వైఫల్యం చెందారని, ప్రశ్నించిన పార్టీల ఆఫీసులపై దాడులు చేశారని, సొంత చెల్లి పుట్టుకపై నిందలేసి తల్లి వ్యక్తిత్వాన్ని హననం చేశారని ధ్వజమెత్తారు. అక్రమ కేసులతో, నిందలతో వేధించి కోడెల శివప్రసాద్ అకాల మరణానికి కారణమయ్యాడని, తాడేపల్లి ప్యాలెస్ కు పిలిపించుకొని సినీ పెద్దలు చిరంజీవి, రాజమౌళి లాంటివారిని అవమానించారని పేర్కొన్నారు. కోడి కత్తి డ్రామాలాడి దళిత యువకుడిని జైలు పాలు చేశారని, గులకరాయి దాడి నాటకాలాడి బీసీ మైనర్ యువకుణ్ణి జైలుపాలు చేశారని తెలిపారు.

### మరికొన్ని అక్రమాలు

బీసీ రిజర్వేషన్లు కోతకోసి స్థానిక సంస్థల్లో 16,800 పదవులు దూరం చేశారని, కాపులకు 5% రిజర్వేషన్లు రద్దు చేశారని వివరించారు. విశాఖ రైల్వే జోన్‌కు భూకేటాయింపులు చేయలేదని, కర్నూలుకు హైకోర్టు బెంచ్ స్థాపనలో విఫలమయ్యారని అన్నారు. విశాఖ రైల్వే జోన్‌కు భూకేటాయింపులు చేయలేదని, కర్నూలుకు హైకోర్టు బెంచ్ స్థాపనలో విఫలమైయ్యారని ఎండగట్టారు. కుప్పంకు హంద్రీ నీవా జలాల విడుదల పేరిట ప్రజల్ని మోసం చేశారని, కళంకితమేకాక అనర్హుడైన ధర్మారెడ్డిని టీటీడీ ఈఓగా నియమించి తిరుమలను అపవిత్రం చేశారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ కార్యాలయాలకు వైకాపా జెండా రంగులు వెయ్యడానికి రూ.3 వేల కోట్లు ప్రజాధనం దుబారా చేశారని, గ్రూప్ వన్ పరీక్షలు తారుమారు చేసి మెరిట్ యువత గొంతు కోశారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లపై నిందలేసి వాటిని నిర్వీర్యం చేసి స్వయం ఉపాధి దెబ్బతీశారని, ప్రతిపక్ష నేత సతీమణి వ్యక్తిత్వాన్ని నిండు శాసనసభలో హననం చేసి గౌరవ సభను కౌరవ సభగా చేశారని, రాళ్ల దాడులతో మాజీ సీఎం భద్రతా సిబ్బంది అయిన మధు, సంతోష్ కుమార్‌లను గాయపరిచారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టుల పూర్తిలో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించిందని ఎన్డీయే నేతలు విమర్శించారు.

# రాష్ట్రంలో ముగిసిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

- ఎంపీ స్థానాలకు 555 మంది
- ఎమ్మెల్యే స్థానాలకు 3084 మంది అభ్యర్థులు
- కుప్పంలో 32 నామినేషన్‌లు
- పులివెందులలో 37 నామినేషన్‌లు
- మంగళగిరిలో 65.. హిందూపురంలో 19



చంద్రగిరిలో అట్టహాసంగా పులివర్తి నాని నామినేషన్



రాప్తాడులో జనసందోహం నడుమ పరిటాల సునీత నామినేషన్

అమరావతి, చైతన్యరథం: ఏపీలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసింది. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. వారి వివరాల ప్రకారం రాష్ట్రంలోని 25 ఎంపీ స్థానాలకు 555 మంది అభ్యర్థులు 747 సెట్ల నామినేషన్ల వేశారు. పార్లమెంటరీ స్థానాల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధ్వేరి పోటీ చేస్తున్న రాజమండ్రిలో 22 మంది బరిలో ఉండగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పోటీలో ఉన్న కడప పార్లమెంట్‌లో 42 నామినేషన్లు దాఖలయ్యాయి. కాగా ఎంఎల్‌ఎల స్థానాలకు సంబంధించి 175 స్థానాలకు 3084 మంది అభ్యర్థులు 4,265 నామినేషన్ సెట్లను సమర్పించారు. బుధవారం సాయంత్రం నాటికే అన్ని పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేయగా చివరి రోజున అతికొద్ది మంది మాత్రమే నామినేషన్ దాఖలు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గురువారం నాడు పులివెందులలో ఊరేగింపుగా వెళ్లి నామినేషన్ వేశారు. కాగా పులివెందులలో మొత్తం 37 మంది నామినేషన్లు వేశారు. చంద్రబాబు పోటీ చేస్తున్న కుప్పంలో 32 మంది, నారా లోకేష్ పోటీ చేస్తున్న మంగళగిరి నుండి 65 మంది, బాలకృష్ణ పోటీ చేస్తున్న హిందూపురం నుండి 19 మంది నామినేషన్లు సమర్పించారు. శుక్రవారం నాడు నామినేషన్లను పరిశీలిస్తారు. ఈ నెల 29వ తేదీ వరకు నామినేషన్లు ఉపసంహరించుకోవచ్చు. మే 13వ తేదీన పోలింగ్, జూన్ 4న ఫలితాలను వెల్లడిస్తారు. గురువారం నాడు టీడీపీ అభ్యర్థులు రాప్తాడు నుండి పరిటాల సునీత, చంద్రగిరి నుండి పులివర్తి నాని, కళ్యాణదుర్గం నుండి అమిలినేని సురేంద్రబాబు భారీగా ర్యాలీలతో వచ్చి నామినేషన్లు వేశారు. కొన్ని చెదురుమదురు ఘటనలు మినహా నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

# సైకోని తరిమికొడితేనే..
# పేద బతుకుల్లో వెలుగు



- నేరాలు, ఘోరాల ముఠా నాయకుడు జగన్‌రెడ్డి
- హంద్రీనీవా, గాలేరు-నగరి గాలికొదిలేశాడు..
- ధరల బాదుడు తప్ప జగన్ ఏంసాధించాడని?
- పెద్దిరెడ్డి అవినీతి లెక్కలు తేలుస్తా..
- కూటమి ప్రభుత్వంలో హార్టికల్చర్‌కు ప్రాధాన్యత
- రైల్వేకోడూరు కూటమి సభలో తెదేపా అధినేత చంద్రబాబు

రైల్వేకోడూరు (చైతన్యరథం): పేదల జీవితాల్లో మార్పు రావాలంటే రాష్ట్రం నుంచి సైకోని తరిమికొట్టడం ఒక్కటే మార్గమని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. సిద్ధం సిద్ధం అని రంకెలేస్తున్న జగన్‌రెడ్డికి రైల్వేకోడూరు ఎన్నికల సభావేదిక నుంచి హెచ్చరిస్తున్నా. ప్రజల సహకారంతో కూటమి.. నిన్ను గద్దె దించడానికి సిద్ధం' అని చంద్రబాబు విరుచుకుపడ్డారు. రైల్వేకోడూరులో గురువారం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడిగా నిర్వహించిన ఎన్నికల సభలో చంద్రబాబు భారీ జనసందోహాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ ప్రాంతంలోని అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోవడానికి కారణమైన జగన్‌రెడ్డి.. రాష్ట్రంలో మూడు రాజధానులు కడతాననడం విడ్డూరంగా ఉందన్నారు. ధరలు, ఛార్జీలు, పన్నులు పెంచి పేదల నడ్డివిరిచిన జగన్‌రెడ్డి, నాసిరకం మద్యంతో సంపాదించిన కోట్లను తాడేపల్లికి తరలించాడని, ఆరోగ్యాలు దెబ్బతీసి మహిళల మాంగాల్యాలను తెంచిన దుర్మార్గుడని దుయ్యబట్టారు. మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ ఒకే కుటుంబానికి చెందినవాళ్లు ఉన్నప్పటికీ నియోజకవర్గానికి పైసా ప్రయోజనం లేకపోయిందన్నారు. ఇక్కడ పాపాల పెద్దిరెడ్డి బైరైటీస్‌ను దిగమింగాడని, ఎర్రచందనాన్ని మూకుమ్మడిగా అమ్ముకుని వేల కోట్లు వెనకేశారని దుయ్యబట్టారు. చివరకు చిత్తూరు సీటు వైసీపీ ఒక స్మగ్లర్‌కు ఇచ్చిందని ఎద్దేవా చేశారు.

### పెద్దిరెడ్డి.. నీ పనైపోయింది

మద్యం, ఇసుక, గనుల్లో దోచిన సొమ్ముతో ఓటర్లనే కొనేందుకు పెద్దిరెడ్డి సిద్ధమయ్యాడని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆవులాపల్లి రిజర్వాయర్ పనులు చేయకుండానే రూ.600 కోట్లు దోచేశాడు. ఎన్జీటీ రూ.100 కోట్ల ఫైన్ వేస్తే ప్రజల సొమ్ము జరిమానాగా చెల్లించారు. హంద్రీనీవా పూర్తి చేయలేదు. గాలేరు నగరికి నీరివ్వలేని సిగ్గులేని ప్రభుత్వమిది. హంద్రీనీవాపై గండికోట నుండి మరో ప్రాజెక్టు మంజూరు చేసి, పనులు చేయలేదు కానీ రూ.1500 కోట్ల బిల్లులు లాగేశారు. దందాను బయటపెట్టారనే అంగళ్లులో నాతో సహా 600మంది కార్యకర్తలపై కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. 'పెద్దిరెడ్డీ.. నీ కుటుంబ పాలన అంతమైంది. నీ దోపిడీకి అంతం పలికేందుకు కోడూరు ప్రజలు నినదిస్తున్నారు. మా ప్రజాబలం ముందు నీ దబ్బుమదం ఆగదు. ఎంపీ మిథున్‌రెడ్డి పిఠాపురం వెళ్లి పవన్‌ను ఓడిస్తానంటున్నాడు. పుడింగి పెద్దిరెడ్డి కుప్పంలో నన్ను ఓడిస్తాడట. ఇష్టానుసారం వ్యవహరిస్తామంటే తెలుగుదేశం కార్యకర్తలు, జనసైనికులు, బీజేపీ నేతలు చూస్తూ ఊరుకోరని గుర్తుంచుకో. పెద్దిరెడ్డి అరాచకాన్ని రాజకీయంగా భూ స్థాపితం చేయడం తథ్యం అని చంద్రబాబు హెచ్చరించారు.

### రాష్ట్రం కోసం.. ప్రజల కోసం.. కూటమి

ప్రజలు గెలవాలని, నవ్యాంధ్ర పూర్వవైభవం సంతరించుకోవాలనే మూడు పార్టీలు జతకట్టాయని చంద్రబాబు అన్నారు. 'రైల్వే కోడూరులో తెలుగుదేశం పార్టీ గుర్తు లేకుండా ఎప్పుడూ ఎన్నికలకు వెళ్లలేదు. కానీ, ఈ రోజు కూటమి ధర్మానికి కట్టుబడి జనసేన, బీజేపీ పోటీలో ఉన్నాయి. కూటమిలోని ప్రతి పార్టీ త్యాగాలు చేసింది రాష్ట్రం కోసం. ప్రజలు గెలవాలి. రాష్ట్రం గెలవాలి. అది జరగాలంటే కూటమి గెలవాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు. 'దివగంత వివేకాను ఎమ్మెల్సీగా ఓడించింది జగన్ రెడ్డి, అవినాశ్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి కాదా? అవినాశ్‌రెడ్డికి ఎంపీ సీటు ఇవ్వొద్దని, అవసరమైతే షర్మిలకు ఇవ్వమంటే వివేకాపై దాడి చేసి చంపేశారు. సమాధానం చెప్పమని సునీత రెడ్డి ప్రశ్నిస్తుంటే మాపైకి నింద నెట్టేస్తారా? అక్క చెల్లి అవ్వ తాత అంటూ దగా చేస్తున్నాడు. భార్య మాట విని తల్లిని గెంటేసినోడు ప్రజలకు ఏం చేస్తాడు? మీ కుటుంబంలోని గొడవని రాష్ట్ర గొడవగా చిత్రీకరించాలనుకుంటే ప్రజలు సహించరు. అమాయకుడిగా మొహం పెట్టి, నేరాలు చేసే ఘరానా ముఠా నాయకుడు జగన్ రెడ్డిని తరిమికొట్టాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

### చిత్తశుద్ధితో నియోజకవర్గ అభివృద్ధి

కూటమి అధికారంలోకి రాగానే ఎర్ర స్మగ్లర్లకు బేడీలేస్తానన్నారు. బెస్తపల్లి, చెయ్యేరులో ఇసుక దోపిడీని అరికడతామని, కోడూరు వెంకటపల్లి రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేస్తామన్నారు. మామిడి, అరటి, బొప్పాయి ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల్ని ప్రోత్సహిస్తానన్నారు. డ్రిప్ ఇరిగేషన్, మైక్రో ఇరిగేషన్, స్ప్రింక్లింగ్ పునరుద్ధరిస్తామన్నారు. చిట్వేలి ప్రభుత్వ జూనియర్ కాలేజీ పనుల్ని పూర్తి చేస్తానని, సోమశిల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఈ ప్రాంతంలోని చెరువులన్నీ నింపే బాధ్యత తీసుకుంటానన్నారు. చెంగల్రాయుడులాంటి సీనియర్ నాయకుడు తన సీటును త్యాగం చేశాడు. పని చేసిన ప్రతి కార్యకర్తను గౌరవించే బాధ్యత నేను తీసుకుంటానన్నారు. నియోజకవర్గ ఇంఛార్జి రూపానందరెడ్డి చేసిన త్యాగాన్ని గుర్తించి అండగా ఉంటానన్నారు. ప్రతి ఒక్క పార్టీనుంచి ఓటు ట్రాన్స్‌ఫర్ కావాలని, రాజంపేట పార్లమెంటును గెలిపించుకుందామని బాబు పిలుపునిచ్చారు.

## వైసీపీ పాలనతో
# ప్రజలు విసిగిపోయారు

- ఎర్రచందనం స్మగ్లింగ్‌కు అడ్డొచ్చినోళ్లను నరికేస్తున్నారు
- ఏ పెత్తందారుకీ యువత భయపడాల్సిన పని లేదు
- ధైర్యం లేని సమాజంలో మార్పు రాదు
- కూటమి గెలుపుతోనే వాళ్ల ఆటలు కట్టు
- రైల్వేకోడూరు ఉమ్మడి సభలో పవన్ కళ్యాణ్ పిలుపు



రైల్వేకోడూరు (చైతన్యరథం): 'కష్టాలు, త్యాగాలు, బలిదానాలు మనవి. సంపద జగన్ రెడ్డి, మిథున్‌రెడ్డి, పెద్దిరెడ్డిదా..? వీళ్లకు దోపిడీ మీద ఉన్న ధ్యాస పాలన మీద లేదు. ఈ ఐదేళ్ల కాలంలో 30 వేలమంది ఆడబిడ్డలు రాష్ట్రం నుంచి అదృశ్యమైతే వీళ్లకు పట్టదు. రాయలసీమ ఏమైనా జగన్ గుత్తాధిపత్యమా..?' అని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. ఎర్రచందనాన్ని ఇంధనంలా వాడుకుంటున్నారని, అడ్డొచ్చినోళ్లను నరికేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చేది కూటమి ప్రభుత్వమే. ప్రజలను బాధిస్తున్న ప్రతి ఒక్క వైసీపీ గూండాన్ని వీధుల్లోకి లాక్కొస్తామని హెచ్చరించారు. గురువారం రైల్వే కోడూరులో నిర్వహించిన కూటమి బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. 'వైసీపీ పాలనతో ప్రజలు విసిగిపోయారు. రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా మార్పు కోసం రోడ్ల మీదకు వస్తున్నారు. నిజంగా యువత ధైర్యం చేసి రోడ్లమీదకు వస్తే జగన్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, పెద్దిరెడ్డి రోడ్ల మీదకు రాగలరా..? నేను వచ్చినప్పుడు బయటకు రావడం కాదు. తప్పు జరిగినప్పుడు బయటకు రావాలి' అని ఆవేశంగా నిలదీశారు. జగన్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, గంగిరెడ్డి, పెద్దిరెడ్డివంటి వారికి భయపడతారా..? మనం గొడవలకు దిగనక్కర్లేదు. కత్తులు, కర్రలు తీయనక్కర్లేదు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించండి చాలు. వీరి అరాచకాలకు చరమగీతం పాడుదాం అని పవన్ యువతకు పిలుపిచ్చారు.

### ధైర్యంగా ఉంటేనే మార్పు వస్తుంది

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిస్తామని, సీపీఎస్‌కు బలమైన పరిష్కారం చూపిస్తామని పవన్ హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం పోలీసు శ్రమను దోపిడీ చేసింది. కూటమి అధికారంలోకి రాగానే పోలీసులకు టీఏ, డీఏలు సకాలంలో ఇవ్వడంతో పాటు వారంతపు సెలవులు ఇస్తామన్నారు. రాజంపేట లోక్ సభ స్థానం నుంచి కూటమి అభ్యర్థిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, రైల్వే కోడూరు శాసనసభ కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పవన్ విజ్ఞప్తి చేశారు.



చైతన్యరథం

# చంద్రబాబుతో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ భేటీ





***ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వెళ్లిన బీజేపీ నేతలు***

అమరావతి(చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబును కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కలిశారు. ఆయనతో పాటు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, జాతీయ జాయింట్ సెక్రటరీ శివప్రకాష్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ(ఆర్గనైజేషన్) మధుకర్ కూడా చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో వీరు సమావేశమయ్యారు.





# తోడబుట్టిన చెల్లెలు పుట్టుక పైనా విమర్శలా!

- *ఇంటి ఆడబిడ్డ చీరపైనా దిగజారుడు మాటలు*
- *వికృత మనస్తత్వం అంటే ఇది కాదా?*
- *జగన్‌పై చంద్రబాబు మండిపాటు*

అమరావతి(చైతన్యరథం): ఏపీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి వికృత మనస్తత్వాన్ని బయటపెట్టుకున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు మండిపడ్డారు. తోడబుట్టిన చెల్లెలి పుట్టుకపై కూడా జగన్ మాట్లాడుతున్నారని ఎక్స్ వేదికగా చంద్రబాబు విమర్శించారు. మహాలక్ష్మిగా భావించే ఇంటి ఆడబిడ్డ కట్టుకున్న చీరపై కూడా విమర్శలు చేస్తున్నారని... ఇలాంటి వ్యక్తి ఒక ముఖ్యమంత్రా అని దుయ్యబట్టారు. ఇది చాలా నీచమన్నారు. వికృత మనస్తత్వం అంటే ఇది కాదా అని ప్రశ్నించారు.

పులివెందులలో గురువారం జగన్ మాట్లాడుతూ షర్మిల, సునీతలపై విమర్శలు గుప్పించారు. వైసీపీ ఉనికి లేకుండా చేయాలనుకుంటున్న వారితో చేతులు కలిపిన వీళ్లా వైఎస్ వారసులు అని ప్రశ్నించారు. పసుపు చీర కట్టుకుని... వారి ఇళ్లకు వెళ్లి, వారి స్క్రిప్టు మేరకు పని చేసే వీళ్లా వైఎస్ వారసులు అని నిలదీశారు. ఈ నేపథ్యంలోనే జగన్ పై చంద్రబాబు విమర్శలు గుప్పించారు.

## లండన్ మందులు పనిచేయటం లేదేమో!

- *జగన్ మానసిక స్థితిపై లోకేష్ సందేహం*
- *సొంత చెల్లి చీరపైనా విమర్శలా అని ఆగ్రహం*

అమరావతి(చైతన్యరథం): సీఎం జగన్ మానసిక స్థితిపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సందేహం వ్యక్తం చేశారు. సొంత చెల్లి కట్టుకున్న చీరపైనా విమర్శలు చేయటం చూస్తుంటే జగన్‌కు లండన్ మందుల డోస్ చాలటం లేదేమోననే అనుమానం వస్తోందని ఎక్స్‌లో లోకేష్ పోస్ట్ చేశారు. ఒక మూర్ఖుడి పాలనలో రాష్ట్రం ఉండటం దురదృష్టకరమన్నారు.

## ఎన్టీఆర్ స్కూల్ విద్యార్థిని భావజ్ఞకు టెన్త్‌లో స్టేట్ 3వ ర్యాంకు

***- నారా భువనేశ్వరి అభినందనలు***

అమరావతి(చైతన్యరథం): ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పలు విద్యాసంస్థలు కూడా నిర్వహిస్తున్నారు. కృష్ణాజిల్లా చల్లపల్లి వద్ద ఉన్న ఎన్టీఆర్ మోడల్ స్కూల్ విద్యార్థిని కె భావజ్ఞ సాయి 10వ తరగతి పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు సాధించింది. ఈ విషయాన్ని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఎక్స్‌లో వెల్లడించారు. కె.భావజ్ఞ సాయికి అభినందనలు. కృషి, పట్టుదలతో ప్రయత్నిస్తే విజయం సొంతం అవుతుందనడానికి ఈ విద్యార్థిని నిదర్శనం. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నానని భువనేశ్వరి ట్వీట్ చేశారు.

# ట్యాంకర్లతో తాగునీటి సరఫరాను అనుమతించాలి

***ఎన్నికల కోడ్ పేరుతో అడ్డుకోవద్దని కలెక్టర్‌కు లోకేష్ వినతి***

- **మంగళగిరిలో తాగునీటి సమస్య పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైంది**
- **రెండేళ్లుగా ట్యాంకర్ల ద్వారా టీడీపీ తాగునీరు అందిస్తోంది**
- **మానవతా దృక్పథంతో కొనసాగింపునకు అనుమతివ్వాలి**

అమరావతి(చైతన్యరథం): మంగళగిరి నియోజకవర్గంలో ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరాకు అనుమతించాలంటూ గుంటూరు జిల్లా కలెక్టర్‌కు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లేఖ రాశారు. వేసవి కారణంగా తలెత్తిన తీవ్ర తాగునీటి ఎద్దడిని ప్రభుత్వం పరిష్కరించకపోగా....ఎన్నికల కోడ్ సాకుతో సేవా కార్యక్రమాలు అడ్డుకోవడం తగదన్నారు. మానవతా దృక్పథంతో తాగు నీరు సరఫరాకు అంగీకరించాలని లేఖలో కోరారు. మంగళగిరి పరిధిలోని నవులూరు, యర్రబాలెం, చిన కాకాని, ఆత్మకూర్, కాజా, మంగళగిరి పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. నియోజక వర్గంలో 2022, ఏప్రిల్ 20 నుండి తెలుగు దేశంపార్టీ వాటర్‌ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తోంది. ఎన్నికల కోడ్ కారణంగా తాగునీటి సరఫరా నిలిచి పోయింది. తీవ్ర తాగునీటి సంక్షోభాన్ని పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. గత ఐదేళ్ల లో రాష్ట్రంలో తాగు నీటి ఎద్దడిపై ప్రభుత్వం ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించలేదు. మానవతా దృక్పథంతో మంగళగిరిలో నీటి ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా కొనసాగించేందుకు తెలుగుదేశంపార్టీని అనుమతించాలని లోకేష్ కోరారు.



# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించలేదు

- **నా మాటలను వక్రీకరించి ఫిర్యాదు చేశారు**
- **తదుపరి చర్యలు నిలిపివేయాలి**
- **ఈసీ నోటీసుకు టీడీపీ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ కోమటి జయరామ్ వివరణ**



అమరావతి(చైతన్యరథం): తాను ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించలేదని ఎన్నికల సంఘానికి టీడీపీ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ కోమటి జయరామ్ వివరణ ఇచ్చారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ ఎన్ఆర్ఐ సానుభూతి పరుల సమావేశంలో తన వ్యాఖ్యలను వక్రీకరించి వైసీపీ నేతలు ఈసీకి ఫిర్యాదు చేశారన్నారు. వైసీపీ నేత ఏఎస్ఎస్ మూర్తి ఫిర్యాదుతో కోమటి జయరామ్‌కు ఈసీ నోటీసు జారీ చేసింది. దీనికి జయరామ్ సమాధానమిచ్చారు. తన వ్యాఖ్యలను వైసీపీ నేతలు వక్రీకరించి ఫిర్యాదు చేశారన్నారు. టీడీపీ జాతీయ కార్యాలయంలో జరిగిన సమావేశం రహస్యంగా నిర్వహించిందేమీ కాదు. సమావేశాన్ని యూ-ట్యూబ్‌లో ప్రేక్షకుల కోసం ప్రసారం కూడా చేశాం. ఓటర్ల మద్దతు కూడగట్టేందుకు టీడీపీ భావజాలం, పార్టీ కార్యక్రమాల ప్రచారం చేయాలని సమావేశంలో పాల్గొన్న వారు నిర్ణయించారు. వక్తల ప్రసంగాల్లో కూడా ఆ విషయాన్నే చెప్పారు. ఇందులో భాగంగా రాష్ట్ర పర్యటనలు చేసే ఎన్ఆర్ఐలు ఇతరుల నుంచి వనరులు సమీకరించకుండా సొంత వనరులు ఖర్చు చేసుకోవాలని కోరాం. 4 దశాబ్దాల పాటు టీడీపీ పాలనలో అనేక కుటుంబాలకు జరిగిన మేలును ప్రచారం చేయడమే సమావేశం ప్రధాన లక్ష్యం. టీడీపీకి ఓటేస్తే రాబోయే తరాలకు మంచి జరుగుతుందని చెప్పాలని అనుకున్నాం. కానీ సమావేశంలో నేను చేసిన ప్రసంగాన్ని వక్రీకరిస్తూ నాపై ఫిర్యాదు చేశారు. నచ్చిన పార్టీకి ప్రచారం చేసుకోవడం ప్రాథమిక హక్కు. టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం సభ్యుడిగా నా సహచర ఎన్ఆర్ఐలను టీడీపీకి పనిచేయాలని అభ్యర్థించా. ఇందులో లంచాలు ఇచ్చి ప్రభావితం చేశానని చెప్పడం అవాస్తవం. ప్రభుత్వ సలహాదారులపై మేం తప్పుడు వ్యాఖ్యలు చేశామంటూ వైసీపీ నాయకులు మమ్మల్ని బెదిరిస్తున్నారు. టీడీపీ ఎన్ఆర్ఐ సభ్యులుగా మేం మన దేశ చట్టాలను గౌరవించి.. పాటిస్తాం. టీడీపీ ఎన్ఆర్ఐ సభ్యుడిగా నేను అనేక సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేస్తున్నాను. నేను గత ఆరు సాధారణ ఎన్నికల ప్రచారాల్లో సైతం పాల్గొన్నాను. కానీ, ఎన్నికల నియమ, నిబంధనలు ఎన్నడూ ఉల్లంఘించలేదు. వాస్తవాలను పరిశీలించి ఉద్దేశపూర్వకంగా నాపై బురద చల్లాలని చేసిన ఫిర్యాదుపై తదుపరి చర్యలు నిలుపుదల చేయాలని ఈసీని జయరామ్ కోరారు.

# జగన్ దెబ్బతో రోదిస్తున్న సమాజం!

ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి గత ఐదేళ్లుగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన సవాలక్ష నిర్వాకాలతో నవ్యాంధ్ర విలవిలలాడుతోంది. ప్రజలు రోదిస్తున్నారు. ఈ వేదన నుంచి విముక్తి ఎప్పుడా? అని ఎన్నికల ఓటింగ్ తేదీ మే 13 కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. వాస్తవం ఇలా ఉంటే... అసత్యాలకు నిలువెత్తు అర్థమైన జగన్‌రెడ్డి, ఆయన బృందగణం వేరే పల్లవి ఎత్తుకున్నారు. అదేమంటే.. జగన్ మార్క్‌తో ఒక నూతన సమాజం ఆవిర్భవించిందని, ఆ సమాజం జగన్‌కు రెండో ఛాన్స్ ఇవ్వటానికి సిద్ధంగా ఉందని. వాస్తవాలేమిటి?

తన బస్సు యాత్ర ఆఖరి రోజైన బుధవారం ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లా లక్కవరంలో మాట్లాడుతూ వక్రభాష్యానికి తెరతీశారు. విద్య, వైద్యం, గ్రామ పరిపాలన విషయాల్లో తాను చేపట్టిన పలు విప్లవాత్మక చర్యలవలన, ప్రజల మధ్య అంతరాలు తగ్గించడానికి తాను చేసిన ప్రయాస, తన ప్రభుత్వం చేపట్టిన పింఛన్ల పథకం ద్వారా.. రాష్ట్రంలో ఒక నూతన సమాజం రూపుదిద్దుకుందని జగన్‌రెడ్డి సెలవిచ్చారు.

## జగన్‌కు ముందు ప్రభుత్వాలు, సమాజం లేవా?

టంగుటూరు ప్రకాశం పంతులుగారితో మొదలై నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, దామోదరం సంజీవయ్య, పీవీ నరసింహారావు, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, అంజయ్య, నందమూరి తారక రామారావు, నారా చంద్రబాబునాయుడు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇత్యాదులు ముఖ్యమంత్రులుగా తెలుగు ప్రజలు పలుప్రభుత్వాలను చూశారు. ఆంధ్ర రాష్ట్రం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్ర రాష్ట్రాల్లోని తెలుగు సమాజం వివిధ గతులతో, పలు రీతుల్లో ముందుకు నడుస్తూ వచ్చింది. జగన్‌రెడ్డి తాజా వ్యాఖ్య తెలుగు సమాజానికి ఇలాంటి చరిత్ర ఏమీ లేదన్నట్లుగా ధ్వనించింది. తనతోనే రాష్ట్రంలో ఒక నూతన సమాజం అవిష్కారమైందన్న అహంకార ధోరణి స్పష్టంగా కనిపించింది. తన ప్రసంగాలు రాసేవారు కల్పించే నినాదాల్లోని అసంబద్ధతను గమనించలేని జగన్ అజ్ఞానం స్పష్టంగా వెల్లడైంది.

## జగన్‌రెడ్డి చేసిందేమిటి?

వ్యవసాయ రంగంలో తాను విప్లవం తీసుకొస్తే రైతులు, కౌలురైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం ఎందుకు అగ్రస్థానంలో ఉంది? రాష్ట్ర రైతులపై రుణభారం దేశంలోనే ఎక్కువగా ఎందుకుంది? రైతులు క్రాప్ హాలిడే ప్రకటించాల్సిన దుస్థితి ఎందుకొచ్చింది? పాఠశాలలకు రూ.3వేల కోట్లతో అస్మదీయుల ద్వారా పార్టీ రంగులు వేయించడం విద్యారంగ సంస్కరణా? విలీనం పేరిట వేలాది స్కూళ్లను మూసివేయడం విద్యను ప్రోత్సహించడమా? సిలబస్‌ను సీబీఎస్ఈ అని ఒకసారి.. కాదు కాదు ఐబీ అని మరొకసారి అంటూ గందరగోళం సృష్టించటం విప్లవాత్మకచర్యా? విద్యా రంగంలో అంత సానుకూలమైన మార్పులు తెస్తే 6 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను ఎందుకు వదలిపెట్టారు? పలు విద్యాదీవెన వాయిదాలను ఎందుకు ఎగ్గొట్టారు? టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ విద్యా సంస్థల పనితీరు ఎందుకు వెనుకబడింది? ఆరోగ్యశ్రీ కింద పేదలకు సేవలందించే నెట్‌వర్క్ ఆసుపత్రులకు దాదాపు పదిహేను వందల కోట్లు ప్రభుత్వం బకాయిపడటంతో పేదలు వైద్య సేవలందక నానా అగచాట్లు పడటంలేదా? గిరిజన ప్రాంతాల్లో రోగులు, గర్భిణీలను డోలీల్లో బహుదూరం మోసుకురావాల్సిన నేటి దుస్థితి వాస్తవం కాదా? దారిలోనే మరణాలు, ప్రసవాలు జరగటం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి రాలేదా?

గత ఐదేళ్లలో గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించామన్న ముఖ్యమంత్రి వ్యాఖ్యలతో అధికార పార్టీ నాయకులు, శ్రేణులే తీవ్రంగా విభేదిస్తున్నారు. స్థానిక సంస్థల సొంత ఆదాయంతోపాటు కేంద్రం అందించే ఆర్థిక సంఘం నిధులు వేలాది కోట్లను దారి మళ్లించి స్థానిక పాలనను నిర్వీర్యం చేయలేదా? వార్డు, సచివాలయాల



పేరిట, వలంటీర్ల వ్యవస్థ ద్వారా సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చి స్థానిక స్వపరిపాలనను నీరుగార్చి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి జగన్‌రెడ్డి తూట్లు పొడవలేదా?

సామాజిక భద్రతా పింఛన్లు ఇవ్వటం తనతోనే ప్రారంభమైనట్లు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి బిల్డప్ ఇచ్చుకుంటున్నాడు. ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయాంలో రూ.35తో ప్రారంభమైన నెలవారీ పింఛన్ చంద్రబాబు హయాంలో రూ.2,000కు భారీగా పెంచింది వాస్తవం కాదా? పలు నిబంధనలు విధించి 9 లక్షల పింఛను దారులను జగన్ ప్రభుత్వం ఎందుకు తొలగించింది? చంద్రబాబు ఇచ్చిన రూ.2,000 పింఛను రూ.3,000 చేయడానికి జగన్‌రెడ్డికి ఐదేళ్లు ఎందుకు పట్టింది? ఇదేనా పేదల పట్ల ఆయనకు ఉన్న ఆర్ద్రత?

అంతరాలు లేని సమాజాన్ని జగన్ రూపొందించారట! ఇది ఏవిధంగా సాధించారో, ఈ ప్రయత్నాల వలన పేదలు, ధనికుల మధ్య ఏమేరకు అంతరాలు తగ్గాయో గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి వివరించిన దాఖలాలు లేవు. పైగా.. రాష్ట్రంలోని సహజ వనరుల సంపదనంతా అస్మదీయుల చేతుల్లో పెట్టి భారీ దోపిడీకి జగన్ దోహదం చేయలేదా?

జగన్‌రెడ్డి చెప్పుకునే నవ సమాజంలో మున్నెన్నడూ లేనివిధంగా దళితులపై నిరంతర దాడులు, భారీ సంఖ్యలో హత్యలు, అవమానాలు ఎందుకు జరిగాయి? జగన్ తాడేపల్లి ప్యాలెస్ సమీపంలోనే మహిళపై అత్యాచారం చేసే సాహసం ఎలా వచ్చింది? ఏ ఒక్క దుస్సంఘటననూ ఇంతవరకు జగన్‌రెడ్డి ఎందుకు ఖండించలేదు? వైసీపీ మూకల దురాగతాలకు పలు కుటుంబాలు ఎందుకు ఆత్మహత్యలు చేసుకున్నాయి?

నిత్యావసర వస్తువుల ధరల్లో భారీ పెరుగుదల, అదనపు పన్నుల రూపంలో పెట్రోలు, డీజిల్ ధరల భారీ పెంపు, 9 సార్లు పెరిగిన కరెంటు చార్జీలు, మూడుసార్లు పెరిగిన ఆర్టీసీ ఛార్జీలు, భారీగా పెరిగిన నాసిరకం మద్యం ధర, ఇష్టానుసారం పెంచిన ఆస్తి పన్ను, ఇతర పన్నులు, ప్రతి కుటుంబంపై పెరిగిన రుణభారంతో ప్రజలు విలవిలలాడుతున్నారు.

## భయంతో బతుకుతున్న సమాజం

గత ఐదేళ్లుగా రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి. భూకబ్జాలు, ఆస్తుల దోపిడీ, వైసీపీ మూకల అగడాలు, ప్రత్యర్థులపై రాజకీయ దాడులు నిత్యకృత్యమయ్యాయి. ప్రభుత్వ నిర్వాకాలను గళం విప్పి ప్రశ్నించాలంటే ప్రజలు భయపడే దుస్థితి. ఎప్పుడు ఎవరిపైన ఏ కేసు పెట్టి అరెస్టు చేస్తారోనన్న భయం. వ్యక్తిగత స్వేచ్ఛ, హక్కులు అణచివేయబడుతున్నాయి. తాత ముత్తాతల నుంచి సంక్రమించిన పొలాలకు, ఆస్తులకు రక్షణ లేకుండా పోయింది. వెరసి.. నవ్యాంధ్ర ప్రజలు నిత్యం భయం గుప్పిట్లో బతుకుతున్నారు.

ఈ విధంగా జగన్‌రెడ్డి దెబ్బకు నవ్యాంధ్ర సమాజం రోదిస్తుంటే ఆయన మాత్రం తన ప్రసంగం రాసేవారు అందించే కాల్పానిక నినాదాల నీలి నీడల్లో నిస్సిగ్గుగా అవాస్తవాలు వల్లెవేస్తున్నారు.

# అప్పుల కోసం జగన్ తప్పుడు లెక్కలు

### ఫేక్ అభివృద్ధిని ఆధారాలతో ఎండగట్టిన తెదేపా నేత విజయ్‌కుమార్

- ఏడాదిలోనే జీఎస్‌డీపీ వంద శాతం పెరిగిందని కేంద్రానికి తప్పుడు సమాచారం
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.94 వేల కోట్ల అప్పులకు అనుమతి
- అధికారం చివరి రోజుల్లో వీలైనంత బొక్కడానికి కుయుక్తులు
- అప్పులు చేయకుంటే పూటగడవని స్థితిలో రాష్ట్రం

అమరావతి (చైతన్యరథం): బురిడీ కొట్టించే నివేదికలు, తప్పుడులెక్కలతో లక్షల కోట్లు అప్పులు చేస్తూ జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని బంగాళాఖాతంలో ముంచేస్తున్నాడని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ ధ్వజమెత్తారు. జీఎస్‌డీపీ (రాష్ట్ర స్థూల ఉత్పత్తి)పై తప్పుడు లెక్కలు చూపుతూ కేంద్రాన్ని మోసం చేసి ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.94వేల కోట్ల రూపాయల అప్పులకు అనుమతి తెచ్చాడని విమర్శించారు. ఇది గత ఆర్థిక సంవత్సరంలో అనుమతించిన అప్పు రూ.45వేల కోట్లకు రెండింతలుకన్నా అదనం కావటం గమనార్హమన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రతినెల రాష్ట్ర సంపాదన రూ.7,971 కోట్లు ఉంటే... రూ.7,833 కోట్ల మేర కేంద్రం నుండి జగన్ అప్పులు అడుగుతున్నాడన్నారు. రాష్ట్రంలో ఎంత ఆదాయం ఉంటే అంత అప్పులు తెస్తూ... ఏపీని అప్పుల ఊబిలోకి నెడుతూ. రాష్ట్ర ప్రజల నెత్తిన అప్పుల కుంపటి పెడుతున్నాడు. కాకి లెక్కలు, తప్పుడు రాతలతో మోసగిస్తూ లక్షల కోట్ల



అప్పుల భారం ఏపీ ప్రజలపై మోపి దోపిడీకి తెరతీస్తున్నాడని విజయ్ కుమార్ విమర్శించారు.

## రెట్టింపు అప్పులకు అనుమతి ఎలా?

అప్పు చేస్తే కాని పింఛన్లు ఇచ్చే పరిస్థితి జగన్ రెడ్డికి లేదు. ఆ ఆర్థిక సంవత్సరంలో ఆర్బీఐ నుండి రూ. 94 వేల కోట్ల అప్పులకు అనుమతి తెచ్చారు. ఇంత పెద్ద మొత్తంలో అప్పులకు అనుమతి తెచ్చారంటే రాష్ట్ర జీఎస్‌డీపీ ఎంత ఉండాలి. ఎంత జీఎస్‌డీపీ లెక్కలు చూపిస్తే అంత అప్పునకు అనుమతి ఇచ్చి ఉండాలి. 2023-24లో రూ.13 లక్షల 15 వేల కోట్ల జీఎస్‌డీపీ ఉంటే.. కేంద్రం అనుమతించిన అప్పు రూ. 45 వేల కోట్లు మాత్రమే. నేడు రూ. 94 వేల కోట్లు అప్పులకు అనుమతి ఇచ్చిందంటే జీఎస్‌డీపీ కనీసం రూ. 27 లక్షల కోట్లకు పెరగాలి. మరి రాష్ట్రంలో ఎక్కడా అంత వృద్ధి కనిపించటంలేదు. అప్పుల కోసం ప్రతి ఏటా వృద్ధి రేటును పెంచి తప్పుడు లెక్కలతో అప్పులు చేయడమే జగన్‌రెడ్డి పనిగా పెట్టుకున్నాడు. ఢిల్లీలో ఉన్న కేంద్ర ఆర్థికశాఖ అధికారులు క్రితం సారికంటే రెండింతలు రూ. 94,000 కోట్ల అప్పులకు ఏ ప్రాతిపదికన అనుమతి ఇచ్చారు? గత సంవత్సరం స్థిర ధరల్లో రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాల కంటే మన రాష్ట్ర స్థూల ఉత్పత్తి తక్కువైనప్పుడు, దేశంలో స్థూల ఉత్పత్తిలో ఎనిమిదవ స్థానంలో ఉన్నప్పుడు ఆ రాష్ట్రాల కంటే అప్పు పరిమితి మనకు ఎలా ఎక్కువ వస్తుందని విజయ్ కుమార్ ప్రశ్నించారు.

## కార్పొరేషన్ల పేరుతో భారీగా అప్పులు

ఇవేమైనా జగతి పబ్లికేషన్ లెక్కలా? నూరు శాతం జీడీపీ పెరిగినందునే కేంద్రం రూ. 94 వేల కోట్లు అప్పు ఇచ్చిందని జగన్ రెడ్డి బహిరంగంగా సిద్ధం సభల్లో చెప్పగలరా. కేంద్రం గ్రాంట్లు కాకుండా ఎస్ఓఆర్( స్టేట్ ఓన్ రెవెన్యూ) ఎంత ఉంటే అంత అప్పులు తీసుకుంటున్నారు. ఒక పక్క కార్పొరేషన్ల పేరుతో తెస్తున్న అప్పులు కైంకర్యం చేస్తూ మళ్లీ లక్ష కోట్ల అప్పులకు అనుమతి తెచ్చుకున్నారు. ఆర్థిక మంత్రి బుగ్గన, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి రావత్‌ల పని తప్పుడు లెక్కలతో అప్పులు తేవటమేనా. గత సంవత్సరం రూ. 45 వేల కోట్లు పరిమితి ఉన్నప్పుడు రూ. 68 వేల కోట్లు అప్పు చేశారు. దానికి అదనంగా ఏపీఎమ్డీసీ నుండి 7వేల కోట్లు, మారిటైం బోర్డు నుండి పోర్టు భూములు తనఖా పెట్టి రూ. 9 వేల కోట్లు, లిక్కర్ బాండ్ల అమ్మకం, కార్పొరేషన్ల నుండి ఎంతమేర అప్పులు తీసుకున్నది లెక్క లేదు. నేడు ఆర్బీఐ నుండి లక్ష కోట్ల అప్పుకు అనుమతి తెచ్చుకున్నారు. అప్పుల కోసం ఏపీఎమ్‌డీసీ రెండో ఇన్‌స్టాల్‌మెంట్ కు రెడీగా ఉంది. డిప్యూటేషన్‌పై వచ్చిన అధికారి, ఏపీఎమ్‌డీసీ బాస్ వెంకటరెడ్డి అప్పులు తెచ్చేందుకు సిద్ధమయ్యారని విజయ్ కుమార్ విమర్శించారు.

## విచ్చలవిడి అప్పులను నిరోధించాలి

రాష్ట్రంలో ఆదాయం లేదు, కార్పొరేషన్ అప్పులు 2022-23లో రూ. 96 వేల కోట్లకు చేరాయి. రాష్ట్రంలో మద్యం ఆదాయం తీసేస్తే.. ఆర్థిక వృద్ధి 7 శాతం కంటే లేదు. మొత్తం 16 శాతం జీఎస్డీపీ సాధించామని చెబుతున్నారు. 2022-23లో మూలధన పెట్టుబడి వ్యయం రూ. 9వేల కోట్లు మాత్రమే. రోడ్లు, మౌలిక సదుపాయాలు, నాడు నేడు లాంటివి అన్నీ అందులోనే. అసలు వృద్ధేలేదు, కొత్తగా వచ్చిన సంస్థలు లేవు, పన్నులు పెరగలేదు, వరి ఉత్పత్తి తగ్గి పోయింది. మరి ఆర్బీఐ ద్వారా అప్పు పరిమితి రూ. 94 వేల కోట్లకు ఎలా పెరిగింది. ఆర్థిక అభివృద్ధి అదుర్స్ అని సాక్షి పత్రిక వార్తలు రాస్తోంది... సిగ్గులేని రాతలతో అబద్ధాలను ప్రచారం చేస్తుంది. గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి ఏటా జీఎస్డీపీ పెరిగిపోయిందని చెబుతూ.. విపరీతమైన అప్పులు తెచ్చుకుంటున్నారు. అప్పుల కోసమే జీఎస్డీపీని ఎక్కువ చేసి చూపిస్తున్నారు. కానీ ఈ సంవత్సరం అన్ని పరిమితులూ దాటేసి రెండింతల అప్పులకు అనుమతి తెచ్చుకున్నారు. గత అయిదేళ్లుగా విచ్చలవిడిగా అప్పులు చేయడం తప్ప ఏ విధమైన అభివృద్ధి కానరాని నేపథ్యంలో, ఇప్పుడు రెండింతల అప్పులకు అనుమతి తెచ్చుకోవటం ప్రజలని భయపెడుతోంది. రాబోయే ఎన్నికల్లో ఓటమికి సిద్ధంగా ఉన్న వైసీపీ..రెండు నెలల్లో సాధ్యమైనంత అప్పులు తెచ్చి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తోంది. ఎన్నికలు న్యాయబద్ధంగా జరగాలంటే.. ఈ విచ్చలవిడి అప్పులను నిరోధించాలని విజయ్ కుమార్ కోరారు.

చైతన్యరథం

# నిస్సారంగా సాగిన జగన్ బస్సుయాత్ర

- అసత్యాలతో ఊకదంపుడు ఉపన్యాసాలు
- సభలు జరగుతుండగానే జనం నిష్క్రమణ
- డబ్బులిచ్చి తరలించినా ప్రజా స్పందన కరువు
- అనేక చోట్ల సిఎం జగన్‌కు ప్రజల నుండి నిరసన
- వికటించిన గులకరాయి డ్రామా
- నిస్తేజంలో వైసీపీ శ్రేణులు



అమరావతి, చైతన్యరథం: ఎన్నికల ప్రచారంలో భాగంగా 'మేమంతా సిద్ధం' అంటూ సీఎం జగన్‌రెడ్డి 29 రోజులు పాటు సాగించిన బస్సు యాత్ర నీరసంగా నడిచింది. కడప జిల్లాలోని పులివెందులలో ప్రారం భమై శ్రీకాకుళం జిల్లాలోని అక్కవరం వరకు సాగిన బస్సుయాత్రలో జనస్పందన కరువయింది. వైసీపీ నేతలు ఆశించిన జనసమీకరణలో కేవలం పావు వం తు మాత్రమే అన్ని చోట్లా హాజరయ్యారు. అలా హాజ రైన వారు కూడా సభ జరగుతుండగానే మధ్యలోనే నిష్క్రమించారు. చాలా చోట్ల సీఎం ఆ నియోజకవర్గా ల్లో పోటీ చేసే అభ్యర్థులను ఖాళీ ప్రాంగణానికి పరిచ యం చేయాల్సి వచ్చింది. సీఎం నిర్వహించిన రోడ్డు షోలు మరీ దారుణం. ప్రజలు ఎక్కడా జగన్ను పట్టిం చుకోలేదు. జనం స్పందించడం లేదనే విసుగుతో సీఎం.. గుమిగూడిన కొద్దిపాటి తమ కార్యకర్తల వైపు కూడా చూడకుండానే బస్సు యాత్రలో ముందుకుసాగి పోయారు. బస్సుయాత్ర సందర్భంగా సీఎం జగన్‌రెడ్డి ఇచ్చిన సందేశాలు, ఉపన్యాసాలు ప్రజలను ఏ మాత్రం ఆకట్టుకోలేపోయాయి. చెప్పిన విషయాలనే పదే పదే చెప్పడం, ఎన్డీయే నేతలపై వ్యక్తిగత విమర్శలు చేయ డం, అబద్దాలను అదే పనిగా వల్లె వేయడంతో ప్రజల కు బోర్ కొట్టి సీఎం ప్రసంగం మధ్యలోనే బారికేడ్లు దూకి మరీ పారిపోయారు. అయితే బస్సు యాత్రకు ప్రజా స్పందన అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ జగన్‌రెడ్డి మానసపుత్రిక సాక్షిలో మాత్రం నేల ఈనిందా..జన సంద్రం ఉప్పొంగిందా అన్నట్లు జనం వచ్చారని అతిశయోక్తులు రాయడం పట్ల రాష్ట్ర ప్రజా నీకం నవ్వుకున్నారు. సిఎం జగన్‌కు చాలా చోట్ల ప్రజ లు తమ నిరసనను కూడా వ్యక్తం చేశారు. బస్సుయా త్రకు జనస్పందన లేకపోవడంతో విజయవాడలో గులకరాయి డ్రామాను రక్తి కట్టించాలని చూడగా అది కాస్తా వికటించింది. వైసీపీకీ ఓటమి ఖాయమనే భావన అంతటా వ్యాపించిఉన్న తరుణంలో జగన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన బస్సు యాత్ర తమకు కొంత ఉత్సాహాన్ని, బలాన్ని ఇస్తుందని భావించిన ఆ పార్టీ కార్యకర్తలకు నిరాశే మిగిలింది. దీంతో వైసీపీ శ్రేణులు నిస్తేజంలో మునిగిపోయాయి.

### మొదటి సభకే జనస్పందన కరువు

గత నెల 27వ తేదీన కడపలోని పులివెందుల నుండి బస్సుయాత్ర ప్రారంభించిన జగన్‌కు ఆరంభం లోనే షాకు తగిలింది. తన సొంత జిల్లాలోనే పులివెం దుల నుండి ప్రొద్దుటూర్ వరకు సాగిన రోడ్ షోలో జనమే కనిపించలేదు. ప్రొద్దుటూరులో జరిగిన మొదటి సభకు కూడా జనస్పందన కరువయ్యింది. కడపతో పాటు పొరుగున ఉన్న జిల్లాల నుండి సభకు జనాన్ని తరలించేందుకు దాదాపు 500 వరకు ఆర్టీసి బస్సులను పంపించినా జనం రాలేదు. ప్రాంగణ మంతా ఖాళీగా కనిపించింది. జనాన్ని రప్పించేందుకు రెండు వందల రూపాయల నగదు, క్వార్టర్ మందు, బిర్యానీ ప్యాకెట్ ఇచ్చారు. అయినా జనం పెద్దగా కదలి రాలేదు. ఆ తర్వాత రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో జరిగి న సభలు కూడా జన స్పందన లేక వెలవెలపోయాయి. రాను రాను జనం రావడం లేదని గమనించిన వైసీపీ నేతలు ఒక్కొక్కరికీ ఇచ్చే నగదును 200 నుండి మూడు వందలు చేశారు. అయినా స్పందన లేకపోవడంతో దాన్ని 500 రూపాయలకు పెంచారు. అయినప్పటికీ ప్రజల నుండి స్పందన రాలేదు. సభలకు జనాల్ని తరలించేందుకు పంపించే బస్సుల సంఖ్యను కూడా 1200కు పెంచారు. అయినా ప్రజలు తగిన సంఖ్యలో బస్సులు ఎక్కిందీ లేదు. వచ్చిన వారు కూడా బస్సు దిగి సభలకు హాజరయ్యిందీ లేదు. సభకు జనం రాకపోవడంపై స్థానికంగా సభ నిర్వహణ బాధ్యతలు చూసిన నేతలపై జగన్‌రెడ్డి కొప్పడ్డట్లు కూడా వార్తలు వచ్చాయి. జరిపిన రోడ్డు షోలకు కూడా జనం పెద్దగా రోడ్లపైకి రాలేదు. ఆయనకు అభివాదం చేసేందుకు గానీ, ఆయన్ను చూసేందుకు గానీ ప్రజలు పెద్దగా ఇష్టపడలేదు. ఖాళీ రోడ్ల వెంట జగన్ రోడ్ షో నడిచిన దృశ్యాలు మీడియాలో ప్రముఖంగా కనిపించాయి. మూడు పట్టణాల్లో అసలు జగన్ సభలు పెట్టకుండానే కేవలం బస్సులో పర్యటిస్తూ వెళ్లిపోయారు. జన స్పందన లేదని గమనించి నిరాశ చెందిన జగన్‌రెడ్డి రోడ్లపైన అక్కడక్కడా ఉన్న తన పార్టీ కార్యకర్తల వైపు కన్నెత్తి కూడా చూడకుండా, వారికి అభివాదం చేయకుండా, బస్సు ఆపి వారితో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. ఈ వైఖరిపై వైసీపీ కార్యకర్తలే అసంతృప్తి వ్యక్తం చేశారు.

### బోర్ కొట్టించిన జగన్ ఉపన్యాసాలు

సభకు అంతంతమాత్రంగానే వచ్చిన జనాలను కూడా జగన్‌రెడ్డి తన ఉపన్యాసాలతో మెప్పించలేకపోయారు. పాడిందే పాటరా పాసిపళ్ల దాసుడా అన్నట్లుగా సిఎం జగన్‌రెడ్డి కూడా ఎప్పుడూ చెప్పిందే పదే పదే చెబుతూ జనాలకు బోర్ కొట్టించారు. 131 సార్లు బటన్ నొక్కానంటూ.. ఎవ్వరూ అమలు చేయని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నానంటూ చేసినవి కొన్ని...చేయనవి చాలా కలిపి ఊదరగొట్టారు. కానీ జనం ఈ ఉపన్యాసాలకు పెద్దగా స్పందించలేదు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తూ ప్రజలను రెచ్చగొట్టాలని ప్రయత్నించారు. దీనికి జనం నుండి ప్రతిస్పందన రాలేదు. మళ్లీ తనకు అధికారం ఇవ్వాలని కోరిన జగన్‌రెడ్డి అలా ఇస్తే ప్రజలకు ఏం చేస్తారో చెప్పలేకపోయారు. పైగా తన ప్రసంగాల్లో అన్నీ అబద్ధాలనే వల్లె వేశారు. ఎమ్మిగనూర్‌లో తన పార్టీ ఎంపీ అభ్యర్థి బుట్టా రేణుక పేదరాలు అని పరిచయం చేయడం పట్ల ప్రజలు పక్కున నవ్వుకున్నారు. కొడాలి నాని సౌమ్యుడు అంటూ సర్టిఫికెట్ ఇవ్వడంపై జనమంతా ముక్కున వేలేసుకున్నారు. పెన్షన్‌పై సీఎం పచ్చి అబద్ధాలు చెప్పాడు. చంద్రబాబు హయంలో పెన్షన్ల కోసం నెలకు 1600 కోట్ల రూపాయలు ఖర్చు చేయగా కేవలం 400 కోట్లు మాత్రమే ఖర్చు చేశాడని చెప్పాడు. ప్రతి ఇంటికీ చంద్రబాబు కేజీ బంగారం ఇస్తాడని ఇవ్వలేదంటూ మరో అబద్ధం చెప్పాడు. డ్వాక్రా సంఘాలుకు చంద్రబాబు ఒక్క రూపాయి కూడా రుణమాఫీ చేయలేదని ఇంకో అబద్ధం చెప్పాడు. ఇలా తన ప్రసంగమంతా అబద్దాలతోనే నింపేశాడు. వీటిని గమనించిన ప్రజలు నీ ఉపన్యాసాలు వినలేమంటూ మధ్యలో నుండే వెళ్లిపోయారు.

### జగన్‌కు నిరసన సెగలు

బస్సుయాత్ర సందర్భంగా జగన్‌రెడ్డి ప్రజల నుండి పలు చోట్ల నిరస నలను ఎదుర్కొన్నారు. కర్నూల్ జిల్లాలోని కొత్తూరు వద్ద మహిళలు ఖాళీ బిందెలతో సీఎం బస్సుకు ఎదురెళ్లి నిరసన తెలిపారు. తమకు మంచి నీరు అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా అనంత పురం జిల్లాలో గోపాల మిత్రలు సిఎం బస్సు వెంట పరిగెడుతూ నిరసన వ్యక్తం చేశారు. అధికారంలోవచ్చిన వెంటనే తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తామని చెప్పి చేయలేదంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ప్రకా శం జిల్లా పర్చూరివారిపాలెంలో ఒక ఎస్టీ యువకుడు సీఎం జగన్‌రెడ్డిని ఎస్టీలకు నిధుల విడుదలపై నిలదీశారు. తమ నిధులన్నింటినీ పక్కదారి పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుత్తిలో గుర్తు తెలియని వ్యక్తి జగన్‌పైకి చెప్పు విసిరేశారు. సిఎం పర్యటన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా చాలా చోట్ల చెట్లను నరికేశారు. అయితే ఈ చర్యలపై కూడా ప్రజలు అధికారులను ప్రశ్నించారు. సిఎం వస్తే మాత్రం ఎన్నో ఏళ్ల నుండి నీడనిస్తున్న చెట్లను కొట్టడమేంటని కనిగిరిలో ప్రజలు ఎదురుతిరగారు. దీంతో అధికారులు తోక ముడిచారు. దర్శిలో వైసీపీ నేతలే జగన్‌రెడ్డికి నిరసన తెలిపారు. తాము చేసిన పనులకు బిల్లులు చెల్లించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### వికటించిన గులకరాయి డ్రామా

జగన్‌రెడ్డి ప్రజల్లో పలచనయి పోయారు అనేదానికి పరాకష్ట గులకరాయి డ్రామా. బస్సుయాత్ర విజయవాడ చేరుకున్న తర్వాత జనం మరీ పలచనయి పోయారు. బస్సుయాత్రకు నీరుగారిపోతుందని భావించిన వైసీపీ నాయకత్వం గులకరాయి డ్రామాకు తెరలేపింది. సిఎంపై హత్యాయత్నం జరిగిందంటూ పెద్ద ఎత్తున హడావిడి చేసి సానుభూతి పొందాలని ప్రయత్నించింది. కానీ ఇదో కోడికత్తి డ్రామా 2.0గా ప్రజలు నిర్ధారణకు వచ్చారు. సిఎంపై గులకరాయి పడిన తర్వాత వరుసగా జరిగిన ఘటనల తీరును విశ్లేషించుకున్న ప్రజలు... జగన్‌రెడ్డి శవ రాజకీయాలను కూడా అర్థం చేసుకున్న ప్రజలు.. గులకరాయి దాడి ఓ పెద్ద డ్రామాగా భావించారు. దీంతో వైసీపీ నాయకత్వం మరింత అభాసు పాలయింది. సానుభూతి రాకపోయిందిగాక ప్రజలు జగన్‌రెడ్డి ఛీదరించుకుంటున్నారని స్పష్టమయి పోయింది. గాయానికి కుట్లు వేయించుకొని.. పెద్ద బ్యాండేజ్ వేసుకొని సీఎం జగన్ ఆ తర్వాత బస్సు యాత్ర కొనసాగించినప్పటికీ పెద్దగా జనం నుండి స్పందనేమీ రాలేదు. ఆయన్ను చూసేందుకు జనం

# మద్యం డంప్‌ల వెనక అసలు డాన్ కాకాణే

**మీడియాతో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



నెల్లూరు, చైతన్యరథం: సర్వేపల్లి ఎమ్మెల్యేగా రెండో సారి ఎన్నికై, మంత్రిగా వెలగబెడుతున్నా కాకాణి గోవర్ధన్ రెడ్డి బుద్ధి మారలేదని, మళ్లీ జనంతో చెత్త మందు తాగించి చంపేందుకు ప్రమాదకరమైన మద్యాన్ని ఊళ్లలోకి దించేశాడని టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. గురువారం నెల్లూరు టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోమిరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే సర్వేపల్లి నియోజకవర్గంలో రెండు డంప్ లు దొరికాయని, పంటపాళెంలో మద్యంతో చిక్కిన మారు సుధాకర్ రెడ్డి వైసీపీ కీలక నేతే కాక కాకాణి గోవర్ధన్ రెడ్డికి వ్యాపారంలోనూ టోల్ గేటులోనూ భాగస్తుడని తెలిపారు. సుధాకర్ రెడ్డి వద్ద 4,232 మద్యం సీసాలు దొరికాయని, వాటిలో వైట్ హాల్ తో పాటు సర్వేపల్లి ఎస్.ఎన్.జే డిస్టలరీలో తయారయ్యే రాయల్ ప్యాలెస్ సీసాలున్నాయని వెల్లడించారు. బుధవారం మళ్లీ పొదలకూరు మండలం విరువూరులో వైసీపీ నేత చిర్ల రాజగోపాల్ రెడ్డి రైసుమిల్లులో 2069 బాటిళ్లు చిక్కాయని, పంటపాళెంలో సుధాకర్ రెడ్డితో పాటు ఆయన డ్రైవర్లను కేసులో బుక్ చేశారని, విరువూరులో రైసుమిల్లు యజమాని రాజగోపాల్ రెడ్డితో పాటు కాపాలదారుపైనా కేసు పెట్టారని తెలిపారు. ఆ 6300కి పైగా మద్యం సీసాలు ఎవరి ప్రయోజనాల కోసం తెచ్చారనే అంశంపై అధికారులు దృష్టి సారించకపోవడం సరికాదన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డికి ప్రయోజనం కలిగించేందుకే భారీఎత్తున మద్యం డంప్ చేశారని ఆరోపించారు. పంటపాళెం, విరువూరులో బయటపడిన మద్యం నిల్వల కేసుల్లో కాకాణిని బుక్ చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. 2014 ఎన్నికల సమయంలోనూ సర్వేపల్లి నియోజకవర్గంలో 4 మద్యం డంప్ లు దొరికాయని, అప్పట్లో గవర్నర్ పాలనలో ఎక్సైజ్ అధికారులు సమగ్ర విచారణ జరిపి నాలుగు కేసుల్లో కాకాణిని నిందితుడిగా తేల్చారని, ఎంత ప్రమాదకరమైన మందునైనా తీసుకొచ్చి లేబుళ్లు మార్చి అమాయకుల ప్రాణాలు తీసేందుకు కాకాణి వెనుకాడడని ధ్వజమెత్తారు. కల్తీ మద్యం కేసుల్లో కాకాణికి సహ నిందితులుగా పాండిచేరి, బెంగళూరు, చెన్నై, గోవాకు చెందిన మద్యం మాఫియా దాన్లు ఉన్నారన్నారు. అప్పట్లో నాలుగు డంప్ లు కాకాణి ఇంట్లో దొరక్కపోయినా, అనుచరుల ఇళ్లలో డంప్ చేసినందుకు కేసుల్లో ఆయన పేరు కూడా చేర్చారని, అప్పుడు ఏ పార్టీ పాలన కూడా లేదు. గవర్నర్ రాష్ట్రాన్ని పాలిస్తున్నారు. ఆ మందుతో ఎన్నికల్లో పోటీలో ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డికి ప్రయోజనం కలుగుతోంది కాబట్టి ఆయన్నీ నిందితుడిగా అధికారులు తేల్చారని చెప్పారు. ఇప్పుడు కూడా పంటపాళెం సుధాకర్ రెడ్డి కానీ విరువూరు రాజగోపాల్ రెడ్డి కానీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. వేలాది మద్యం సీసాలను పంచాల్సిన అవసరం వారికి లేదని, ఎస్.ఎన్.జే డిస్టలరీస్ యాజమాన్యాన్ని కాకాణి గోవర్ధన్ రెడ్డి బెదిరించి, బ్లాక్ మెయిల్ చేసి రాయల్ ప్యాలెస్ బ్రాండ్ తో వ్యాపారం చేస్తున్నాడని మూడేళ్లుగా సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని అన్నారు. మొన్న పంటపాళెంలోనూ, నిన్న విరువూరులోనూ ఎక్కువ సంఖ్యలో దొరికింది రాయల్ ప్యాలెస్ మందు బాటిళ్లే అని తెలిపారు. మాకున్న సమాచారం ప్రకారం 3 వేల క్రేట్లకు పైగా మద్యం సీసాలను కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో డంప్ చేస్తే ఇప్పటికి అధికారులు సీజ్ చేసింది 130 క్రేట్లు మాత్రమే అన్నారు. ఇప్పటికైనా అధికారులు సమగ్ర విచారణ జరిపి కాకాణి ఏ1గా చేర్చాలని కోరారు. జిల్లా పోలీసు కార్యాలయం వేదికగా మా సెల్ ఫోన్లు ట్రాక్ చేస్తున్నారని, సర్వేపల్లి నియోజకవర్గంలో ఏడేళ్లు ఎస్సైగా పనిచేసిన వ్యక్తిని ఇప్పుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి స్పెషల్ బ్రాంచ్ లో వేయించుకున్నాడని, ఎస్పీ కార్యాలయంలోనే ఉంటున్న ఆ ఎస్సై మాతో పాటు మా అనుచరుల ఫోన్లు ట్రాక్ చేస్తూ కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నాడని, మేం ఎవరితో మాట్లాడుతున్నాం. మాతో ఎవరు మాట్లాడుతున్నారు. ఎవరిని కలుస్తున్నాం. మమ్మల్ని ఎవరు కలుస్తున్నారనే విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని కాకాణికి సమాచారం ఇస్తున్నారని ఆరోపించారు. స్పెషల్ బ్రాంచ్ లో ఎస్సై శివకృష్ణారెడ్డి, ఇన్ స్పెక్టర్ రామకృష్ణారెడ్డి ఇదే పనిలో ఉన్నారు. వీరిద్దరూ దగ్గర బంధువులని, సర్వేపల్లి నియోజకవర్గంలో అక్రమ మద్యం రవాణా, డంప్ ల నిర్వహణ మొత్తం ఎస్సై శివకృష్ణారెడ్డి పర్యవేక్షణలోనే జరుగుతోందని, కాకాణికి కొమ్ముకాస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ఈ ఇద్దరు అధికారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని సోమిరెడ్డి హెచ్చరించారు.

## టూకీగా..

### రంపచోడవరం టీడీపీ నేత సంగం శ్రీకాంత్ సస్పెన్షన్

అమరావతి(చైతన్యరథం):అరకు పార్లమెంటు పరిధిలోని రంపచోడవరం నియోజకవర్గ టీడీపీ నాయకుడు సంగం శ్రీకాంత్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అరకు పార్లమెంట్ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి, క్లస్టర్ ఇన్‌ఛార్జిగా ఉన్న శ్రీకాంత్ పార్టీ నియమ, నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు అచ్చెన్నాయుడు తెలిపారు.

### డీజీపీని బదిలీ చేయండి

**సీఈఓకు బీజేపీ నేతల వినతి**

అమరావతి: ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిని బదిలీ చేయాలంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈఓ) కార్యాలయంలో బీజేపీ నేతలు మరోమారు ఫిర్యాదుచేశారు. రాష్ట్రంలో కొందరు ఐఏఎస్, ఐపీఎస్‌లు... పొలిటికల్ సర్వీసు అధికారులుగా మారిపోయారని బీజేపీ సీనియర్ నేత భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా రాజకీయపార్టీల నేతలపై దాడులు జరుగుతున్నా శాంతిభద్రతల్లో వైఫల్యం ఉన్నా డీజీపీ పట్టించుకోవటం లేదన్నారు. డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిని తప్పించాలని ఇప్పటికే రెండు సార్లు ఈసీకి ఫిర్యాదు చేశామన్నారు.పోస్టల్ బ్యాలెట్‌ల జారీలో ఎన్నికల అధికారులు నిబంధనలు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల్లో ఉన్న 10లక్షల మందికి పోస్టల్ ఓట్లు ఉన్నా... కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగా ఈ సదుపాయాన్ని వినియోగించుకోనివ్వకుండా చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై విచారణ చేపట్టి పోస్టల్ బ్యాలెట్ల నమోదుకు సమయం పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### విశాఖ ఉక్కుపై యథాతథ స్థితి పాటించండి

*-కేంద్రానికి ఏపీ హైకోర్టు ఆదేశం*
*-విచారణ జూన్ 19కి వాయిదా*

అమరావతి: విశాఖ ఉక్కు కర్మాగారానికి చెందిన భూములు, ఆస్తుల విషయంలో యథాతథ స్థితి పాటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ హైకోర్టు ఆదేశించింది. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ అంశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్, విశ్రాంత ఐపీఎస్ అధికారి వీవీ లక్ష్మీనారాయణ తదితరులు దాఖలు చేసిన వ్యాజ్యాలపై హైకోర్టు గురువారం విచారణ చేపట్టింది. స్టీల్ ప్లాంట్‌కు చెందిన భూములు, యంత్రాలు, ఇతర ఆస్తులను విక్రయించబోమంటూ అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ) నరసింహశర్మ చెప్పిన వివరాలను కోర్టు నమోదు చేసుకుంది. కర్మాగారంలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన 100శాతం పెట్టుబడులను మాత్రమే ఉపసంహరిస్తున్నామని ఏఎస్‌జీ కోర్టుకు తెలిపారు. కౌంటర్ వేసేందుకు సమయం కోరారు. తదుపరి విచారణను న్యాయస్థానం జూన్ 19కి వాయిదా వేసింది.

### పోటీ చేయకపోతే రూ.5 కోట్లిస్తామన్నారు: దస్తగిరి

*- పులివెందులలో జై భీమ్ పార్టీ తరపున నామినేషన్*

పులివెందుల: పులివెందులలో నామినేషన్ వేసేందుకు చాలా కష్టపడాల్సి వచ్చిందని వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన నిందితుడు దస్తగిరి చెప్పారు. నామినేషన్ ర్యాలీకి కూడా పోలీసులు అనుమతి ఇవ్వలేదన్నారు. అంతే కాకుండా పోటీ చేయకపోతే వైసీపీ నేతలు రూ.5 కోట్లు ఇస్తామన్నారని వెల్లడించారు. వైసీపీ నేతల ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా నామినేషన్ వేశానన్నారు.వివేకాను ఎవరుచంపారో.. చంపించారో.. జగన్‌కు తెలియదా అని అడిగారు. అబద్ధాలు చెబితే నమ్మే పరిస్థితిలో పులివెందుల ప్రజలు లేరన్నారు. జై భీమ్ పార్టీ తరఫున పులివెందుల అసెంబ్లీ స్థానానికి దస్తగిరి నామినేషన్ వేశారు.

---

### వైసీపీతో అంటకాగుతున్న

# నెల్లూరు రూరల్ డీఎస్పీని బదిలీ చేయాలి

*- సీఈఓకు టీడీపీ నేత వర్ల రామయ్య లేఖ*



అమరావతి(చైతన్యరథం): అధికార వైసీపీ నేతలకు తొత్తులా పని చేస్తున్న నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డిని వెంటనే బదిలీ చేయాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముఖేష్ కుమార్ మీనాకు వర్ల రామయ్య లేఖ రాశారు. ముఖ్యమంత్రి ఓఎస్డీగా పని చేస్తున్న నీలకంఠరెడ్డికి డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి దగ్గర బంధువు. నీలకంఠరెడ్డి సూచనల మేరకు వైసీపీకి అనుకూలంగా శ్రీనివాస్ రెడ్డి పనిచేస్తున్నారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. వైసీపీ నేతల ఎన్నికల ప్రచారానికి అనధికారికంగా కూడా అనుమతులిస్తూ, తెలుగుదేశం పార్టీకి చట్టబద్ధంగా అనుమతులు కోరినా ఇబ్బందులు పెడుతున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే తన బంధువు సీఎం ఓఎస్డీ అని, తననెవరూ ఏమీ చేయలేరని ఎదురు దాడి చేస్తున్నారు. డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డిలాంటి అధికారి పదవులో కొనసాగితే ఎన్నికలు సజావుగా జరగవు గనుక వెంటనే బదిలీ చేయాలని, ఎన్నికల విధులకు దూరంగా పెట్టాలని సీఈవోను వర్ల రామయ్య కోరారు.

---

### ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులందరూ

# పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేలా చూడాలి

- ఫారం-12 పత్రాల సమర్పణ గడువు పొడిగించాలి
- ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి, ఆంధ్రా వర్సిటీ వీసీ ప్రసాద్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి
- సీఈఓకు టీడీపీ నేతల వినతి



అమరావతి(చైతన్యరథం): ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం-12 పత్రాల సమర్పణ తేదీని పొడగించాలని, ఉద్యోగులందరూ ఓటు హక్కును వినియోగించుకు నేలా అవగాహన కల్పించాలని చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకులు కోరారు.ఎన్నికల అధికారులను భయ బ్రాంతులకు గురి చేస్తున్న అధికార వైసీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆంధ్రా యూనివర్సిటీ వీసీ పసాద్ రెడ్డిలపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు ఫిర్యాదు చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నేతలు మాట్లాడారు.

#### చెవిరెడ్డి, ప్రసాద్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి: దేవినేని ఉమా

నామినేషన్ వేయడానికి వెళ్ళి ఒంగోలు పార్లమెంటు వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి.. మహిళా అధికారిణిని బెదిరించారు. ఎన్నికల అధికారులపై బెదిరింపులకు దిగిన చెవిరెడ్డి నోటికి అదుపు లేకుండా మాట్లాడుతున్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న మహిళా రిటర్నింగ్ ఆఫీసర్, తహశీల్దార్‌తో అత్యంత బాధ్యతారాహిత్యంగా మాట్లాడిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై చర్యలు తీసుకోమని ఈసీని కోరాం. ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రసాద్‌రెడ్డిపై ఇప్పటికే ఎన్నో సార్లు ఫిర్యాదులు చేశాం.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా ఎచీవర్స్ డే సమావేశం నిర్వహిస్తున్నాడు. ఏమి ఎచీవ్ చేశాడో తెలియదు కానీ ఎచీవర్స్ డే అంటూ విద్యార్థులను ప్రభావితం చేసేందుకు సమావేశం నిర్వహిస్తున్నాడు. 800 మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సమావేశానికి హాజరుకావాలని నోటీసులు పంపించారు. గతంలో కూడా సర్వేల పేరుతో పిల్లలను గ్రామాల్లోకి పంపినట్లు ఇతనిపై చాలా ఫిర్యాదులు ఉన్నాయి. ఇతనిపై కూడా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి మరోమారు ఫిర్యాదు చేశామని దేవినేని తెలిపారు.

#### ఫారం-12పై అవగాహన కల్పించండి: ఎమ్మెల్సీ అశోక్ బాబు

ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ పత్రాల సమర్పణ ప్రక్రియ 26 తేదీతో ముగియనుంది. అనేక విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఈ సమాచారం అందలేదు. కావున గడువు పొడిగించాలని ఎన్నికల కమిషన్‌ను కోరాం. అనేక మంది ఉద్యోగులకు నోడల్ ఆఫీసర్లు ఎవరో కూడా తెలియదు. 25 జిల్లాలకు నియమించిన నోడల్ ఆఫీసర్ల పేర్లు, అడ్రస్‌లు, ఫోన్ నెంబర్‌లు వెబ్ సైట్‌లో పెట్టాలి. నోడల్ ఆఫీసర్ల నియమకం గురించి పత్రికా ప్రకటన కూడా విడుదల చేయాలని ఎన్నికల కమిషన్‌ను కోరాం. పోలీసు శాఖలోని ఉద్యోగులందరికి ఫారం-12 ఇచ్చి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలి. నాన్ గవర్నమెంట్ సర్వీస్‌లో పని చేసే డ్రైవర్లు, ఈవీఎం మెకానిక్‌లు, వీడియో గ్రాఫర్‌లు వంటి వారిని ఇంతవరకు నియమించుకోలేదు. వీరిని నియమించుకున్న రోజు నాటికి ఫారం-12 పత్రాల సమర్పణ గడువు ముగిస్తే వారు తమ ఓటును వినియోగించుకోలేరు. దీనిపై కూడా సమీక్షించాలని ఈసీని కోరాం. పీవోలు, ఏపీవోలు ట్రైనింగ్ సెంటర్‌లోనే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకుంటారు. మిగిలిన పోలింగ్ అధికారులకు కూడా జిల్లాకు ఒకటి కాకుండా ప్రతీ నియోజకవర్గానికి ఒక ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి. మొత్తం 6 లక్షల వరకు ఫారం-12 పత్రాలు ఇవ్వాల్సి ఉంది. పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన లేక గతంలో వేల ఓట్లు చెల్లకుండా పోయాయి. ఇప్పుడు ప్రతీ ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ పై అవగాహన కల్పించి వారి ఓటు ఇన్‌వాలిడ్ కాకుండా చూడాలని ఎన్నికల కమిషన్‌ను కోరాం. తప్పకుండా ఈ విషయాలపై కేంద్ర ఎన్నికల సంఘంతో సమీక్షించి నిర్ణయాలు తీసుకుంటామని సీఈఓ సానుకూలంగా స్పందించారని అశోక్ బాబు తెలిపారు.

సీఈఓను కలిసిన కలిసిన వారిలో తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, టీడీఎల్పీ బాధ్యుడు కోనేరు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

---

### టీడీపీ అనుబంధ సంఘాల్లోకి కొత్తగా నలుగురు నేతలు

అమరావతి(చైతన్యరథం): టీడీపీ అనుబంధ సంఘాల రాష్ట్ర కమిటీల్లో నలుగురు నేతలను కొత్తగా నియమించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన సాకే వెంకట నరసింహులును తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధిగా, రాజంపేట నియోజకవర్గానికి చెందిన మల్లెల శ్రీవాణిని తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా, కురుపాం నియోజకవర్గానికి చెందిన బిడ్డిక పద్మావతిని తెలుగు మహిళ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా, పులివెందుల నియోజకవర్గానికి చెందిన సన్నపురెడ్డి ప్రకాష్‌రెడ్డిని తెలుగురైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించారు.

### 3, 4 తేదీల్లో రాష్ట్రానికి ప్రధాని

- 3న పీలేరు, విజయవాడ..
- 4న రాజమండ్రి అనకాపల్లిలో సభలు

అమరావతి: ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే నెల 3, 4 తేదీల్లో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి తరపున ప్రచారం చేయనున్నారు. 3న మధ్యాహ్నం 2.45కు పీలేరులో, సాయంత్రం 6.30కు విజయవాడలో, 4న మధ్యాహ్నం 3.45కు రాజమండ్రి, సాయంత్రం 6గంటలకు అనకాపల్లిలో ప్రధాని ప్రచార సభలు ఉంటాయని బీజేపీ వర్గాలు తెలిపాయి.

## టూకీగా..

### మంత్రి రోజాను అడ్డగించిన ఎస్‌బీఐ పురం గ్రామస్థులు

*- చేసేదిలేక వెనుదిరిగిన వైనం*

పుత్తూరు: ఎన్నికల ప్రచారంలో చిత్తూరు జిల్లా నగరి ఎమ్మెల్యే, మంత్రి రోజాకు చేదు అనుభవం ఎదురైంది. బుధవారం రాత్రి మంత్రి రోజా పుత్తూరు మండలంలో ప్రచారం నిర్వహించారు. ఎస్‌బీఐ పురంలో ప్రచారానికి వెళ్లగా.. స్థానిక ఎస్సీ కాలనీ ప్రజలు మంత్రిని అడ్డగించారు. గతంలో తమ సమస్యలపై ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. మంత్రికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ రోజాను ముందుకు వెళ్లనీయలేదు. సర్దిచెప్పేందుకు చూసినా వారు వినిపించుకోకపోవడంతో చేసేదేంలేక మంత్రి రోజా వెనుదిరిగారు. ప్రచారం చేయకుండానే వచ్చేశారు.

### వైసీపీ నాయకుడి స్థావరంలో రూ. కోటి విలువైన మద్యం స్వాధీనం

నెల్లూరు: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నెల్లూరు జిల్లాలో వైసీపీ నేతలు దాచిన మద్యం నిల్వలు ఒకటొకటిగా బయటపడుతున్నాయి. కావలి నియోజకవర్గం అల్లూరులో బుధవారం అర్ధరాత్రి రూ.కోటి విలువైన మద్యం డంప్‌ను ఎస్‌ఈబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వైసీపీ నాయకుడికి చెందిన స్థావరంలో దాచిన మద్యం డంప్‌గా గుర్తించారు. రెండు రోజుల క్రితం సర్వేపల్లి నియోజక వర్గంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అనుచరులకు చెందిన కళాశాలలో, రైస్ మిల్లులో వేల సంఖ్యలో మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

### ఓటమి భయంతో వంశీ కొత్త పల్లవి

*- ఇవే చివరి ఎన్నికలట*

గన్నవరం: కృష్ణాజిల్లా గన్నవరం వైసీపీ అభ్యర్థి వల్లభనేని వంశీకి ఓటమి భయం పట్టుకుంది. దీంతో కొత్త పల్లవి అందుకున్నాడు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను.. ఇవే నా చివరి ఎన్నికలు అని చెప్పుకుంటున్నాడు. వచ్చే ఎన్నికల నుంచి దుట్టా రామచంద్రరావు కూతురు లక్ష్మి వైసీపీ తరపున గన్నవరంలో పోటీలో ఉంటారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను.. లక్ష్మి గెలుపు కోసం పనిచేస్తాను.. ఇవే తనకు చివరి ఎన్నికలని వంశీ చెప్పాడు. టీడీపీ కంచుకోట లాంటి గన్నవరంలో ఓటమి ఖాయమని తెలిసే వంశీ సానుభూతి నాటకాలు మొదలెట్టాడని విమర్శలు వస్తున్నాయి.

### గులకరాయి కేసులో ముగిసిన సతీష్ తొలిరోజు విచారణ

అమరావతి: జగపై రాయి విసిరిన కేసు నిందితుడు సతీష్‌ను గురువారం పోలీసులు విచారించారు. సతీష్‌ను మూడు రోజులపాటు పోలీసు కస్టడీకి ఇటీవల విజయవాడ కోర్టు అనుమతించిన నేపథ్యంలో అజిత్‌సింగ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో తొలిరోజు పోలీసులు విచారించారు.కోర్టు ఆదేశాల మేరకు నిందితుడి తండ్రి, న్యాయవాది సమక్షంలో విచారణ జరిగింది. గులకరాయి విసిరిన సంఘటన వెనుక ఇంకా ఎవరున్నారనే అంశంపై పోలీసులు విచారించారు. శుక్ర, శనివారాల్లో కూడా సతీష్‌ను పోలీసులు విచారించనున్నారు.

### కొడాలి నాని అనుచరుల దాష్టీకం

*సమస్యలపై నిలదీసిన గ్రామస్తులపై దాడి*

గుడివాడ: కృష్ణాజిల్లా గుడివాడలో వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని అనుచరులు మరోసారి రెచ్చిపోయారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం గుడ్లవల్లేరు మండలం కూరాడ గ్రామానికి నాని వెళ్లారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలపై నిలదీశారు. తాగునీరు రావడం లేదు, రోడ్లు, లైట్లు లేవంటూ ప్రశ్నించారు. ఐదేళ్లుగా అవస్థలు పడుతున్నప్పటికీ పట్టించుకోలేదని నిరసన వ్యక్తం చేశారు. దీంతో రెచ్చిపోయిన నాని అనుచరులు దుర్భాషలాడుతూ గ్రామస్తులపై దాడికి దిగారు. ఈ దాడిలో పలువురు గాయపడ్డారు.

# జగన్ స్వార్థ ప్రయోజనాలే చూసుకున్నారు

- కేంద్రం ఇచ్చిన వేల కోట్ల నిధులను దారి మళ్లించారు
- కేంద్రమంత్రి పీయూష్ గోయల్ విమర్శలు



విజయవాడ: ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ విమర్శించారు. సీఎం జగన్ స్వార్థ ప్రయోజనాలే చూసుకున్నారని, ఏ వర్గాన్ని కూడా పట్టించుకోలేదనిన్నారు. రైతులు,కార్మికులు, యువతను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. విజయవాడలో గురువారం కనకదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇసుక, ల్యాండ్, లిక్కర్ మాఫియాతో జగన్‌రెడ్డి, ఆయన పార్టీ నాయకులు కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. ప్రధాని ఆవాస్ యోజన కింద 23లక్షల ఇళ్లను ఏపీకి ప్రధాని నరేంద్ర మోదీ కేటాయిస్తే, జగన్ ప్రభుత్వం కేవలం 3.5 లక్షల ఇళ్లనే నిర్మించిందన్నారు. కేంద్రం ఇచ్చిన వేల కోట్ల నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. అనేక ప్రాజెక్టుల్లో వైసీపీ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని స్పష్టం చేశారు.

విశాఖ రైల్వే జోన్ ఇస్తామని విభజన చట్టంలో పేర్కొన్నారని, కానీ రైల్వే ప్రాజక్టులకు అవసరమైన భూములను జగన్ ప్రభుత్వం కేటాయించలేదని కేంద్రమంత్రి వివరించారు. ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తే విశాఖ రైల్వేజోన్ సాకారమవుతుందని ఉద్ఘాటించారు. ఏపీలో కూటమి విజయం సాధించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఎన్నో సహజ వనరులు ఉన్నాయని గోయల్ తెలిపారు. పంచాయతీలకు కేటాయించిన నిధులు జగన్‌రెడ్డి దుర్వినియోగం చేశారన్నారు. గ్రామాల అభివృద్ధి లేకుండా జగన్ సొంత అవసరాలకు డబ్బులు వినియోగించారని, ఏపీని అన్ని విధాలా నాశనం చేసిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డని తీవ్రస్థాయిలో విమర్శించారు.

# చెప్పలేని విధంగా వ్యక్తిత్వ హననం

- న్యాయం కోసం పోరాడుతున్న సునీతను, షర్మిలను టార్గెట్ చేస్తారా
- నిందితులకు మళ్లీ టికెటివ్వడమే కాకుండా వారిని కాపాడతారా
- రాగద్వేషాలకు అతీతంగా పనిచేయడమంటే ఇదేనా
- జగన్‌కు వివేకా సతీమణి సౌభాగ్యమ్మ లేఖ



అమరావతి: సీఎం జగన్ సహా, వైసీపీ నేతలు కొందరు మాటల్లో చెప్పలేని విధంగా తమ కుటుంబీకుల వ్యక్తిత్వ హననం చేస్తున్నారని దివంగత వైఎస్ వివేకానందరెడ్డి భార్య సౌభాగ్యమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. రాగద్వేషాలకు అతీతంగా పాలన సాగిస్తానని ప్రమాణంచేసి హత్యకేసులో నిందితులను కాపాడటమేనా నీమార్క్ పాలనజగన్.. అంటూ సూటిగాప్రశ్నించారు.వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితులకు మళ్లీ టికెట్ ఇవ్వడమే కాకుండావారిని కాపాడుతున్నారని ఆమె విమర్శించారు. వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుల పట్లవ్యవహరిస్తున్న తీరుపై సౌభాగ్యమ్మ గురువారం నేరుగా సీఎం జగన్‌కు బహిరంగ లేఖ రాశారు.

*సౌభాగ్యమ్మ లేఖ సారాంశం...*

2009లో నువ్వు మీ తండ్రిని కోల్పోయినప్పుడు నువ్వెంత మనోవేదన అనుభవించావో.. 2019లో వివేకా హత్యకు గురైనప్పుడు నీ చెల్లి సునీత కూడా అంతే మనోవేదన అనుభవించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన పరిణామాలు మమ్మల్ని ఎక్కువగా బాదపెట్టిన అంశం.. మన కుటుబంలోనే వారే హత్యకు కారణం కావడం. హత్యకు కారణం అయిన వాళ్లకు నువ్వు రక్షణగా ఉండటం, నిన్ను సీఎంగా చూడాలని ఎంతో తపించిన చిన్నాన్నను ఈవిధంగా నీ పత్రిక,నీ టీవీ చానెల్, నీ సోషల్ మీడియా, నీ పార్టీ వర్గాలు తీవ్రంగా దూషించటం, చెప్పలేని విధంగా వ్యక్తిత్వ హననం చేయించడం ఇది నీకు తగునా? న్యాయం కోసం పోరాటం చేస్తున్న నీ చెల్లెళ్ళను హేళనచేస్తూ..నిందలు మోపుతూ,దాడులకు కూడా తెగబడే స్థాయికి కొంతమంది దిగజారుతుంటే..నీకు మాత్రం పట్టదం లేదా? సునీతకు మద్దతుగా నిలిచి పోరాటం చేస్తున్న షర్మిలను కూడా టార్గెట్ చేస్తుంటే.. నీవు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం ఎంటి? కుటుంబ సభ్యునిగా కాకపోయినా రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా ఇదేనా నీ కర్తవ్యం? ఇంకా బాధించే అంశం.. హత్యకు కారకులైన ఆయినవారికి మరలా ఎంపీగా అవకాశాన్ని నీవు కల్పించడం. ఇది సమంజసమా? ఇటువంటి దుశ్చర్యలు నీకు ఏమాత్రం మంచిది కాదు. ఇది నీకు తగినది కాదు అని విన్నవించుకుంటున్నా. హత్యకు కారకుడు ఆయిన నిందితుడు నామినేషన్ దాఖలు చేసినందున.. చివరి ప్రయత్నంగా.. న్యాయం ధర్మం ఆలోచన చేయమని.. నిన్ను ప్రార్థిస్తున్నా. రాగ ద్వేషాలకు అతీతంగా పరిపాలన చేస్తామని.. ప్రమాణం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రిగా.. న్యాయం, ధర్మం, నిజం వైపు నిలబడమని నిన్ను వేడుకుంటున్నా." అని సౌభాగ్యమ్మ తన లేఖలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

కాగా ఇన్నాళ్లూ టీడీపీ స్క్రిప్ట్ ప్రకారమే సునీత, షర్మిల తమపై విమర్శలు చేస్తూ నిందలేస్తున్నట్లు తన సొంత మీడియాలో ప్రచారం చేసుకుంటున్న జగన్ ఇప్పుడు అదే విషయాన్ని బహిరంగ వేదికల మీద కూడా ప్రస్తావిస్తున్నారు.

అలాగే వివేకా కేసు ను అడ్డుపెట్టుకుని జగన్‌కి, అవినాష్‌రెడ్డికి చెక్ పెట్టాలని భావిస్తున్న చెల్లెళ్లను కూడా కనికరించ లేదు వైసీపీ కాలకేయ సైన్యం. సునీత, షర్మిల,వివేకా వ్యక్తిగత జీవితాలను సోషల్ మీడియా తెరమీద ఆవిష్కరించివారిని కట్టడిచేయాలనీ భావించిన జగన్‌కు తననామినేషన్ రోజే తన చిన్నమ్మ, వివేకా సతీమణి సౌభాగ్యమ్మ షాక్ ఇచ్చారనే చెప్పాలి. పులివెందులలో జగన్ నామినేషన్ కార్యక్రమం జరుగుతున్న వేళ జగన్‌కు సౌభాగ్యమ్మ బహిరంగ లేఖ రాసారు. ఇన్నేళ్ల మనోవేదనను లేఖ రూపంలో బయట పెట్టారు. దీంతో తల్లితో సమానమైన చిన్నమ్మ మీద కూడా జగన్ ముఠా విమర్శల దాడి కొనసాగిస్తారా అనేది చూడాలి.

# అవినాష్‌రెడ్డి చిన్నపిల్లవాడా

*- సీఎం జగన్ వ్యాఖ్యలకు సునీత కౌంటర్*

పులివెందుల: వివేకా హత్యపై సీఎం జగన్ గురువారం పులివెందుల సభలో చేసిన వ్యాఖ్యలపై డాక్టర్ సునీతారెడ్డి స్పందించారు. హత్యకు గురయ్యేంత వరకు మీ కోసమే కృషి చేసిన వ్యక్తి గురించి మాట్లాడ్డానికి ఒక్క మంచి మాట కూడా గుర్తు రాలేదా మీకు అని జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన పోయాక కూడా ఎందుకింత ద్వేషం? ఇవాళ మీ మాటల్లో ఆయనపై ద్వేషం కనిపిస్తోంది. వివేకా మీకు ఏం ద్రోహం చేశారు? మీ కోసం త్యాగం చేశాడు కాబట్టి అంత ద్వేషం పెంచుకున్నారా... ప్రజలకు దీనిపై మీరు సమాధానం ఇవ్వాలి. 2019లో వివేకా చనిపోయినప్పుడు సీబీఐ విచారణ కోరుతూ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.. మళ్లీ మీరే ఆ కేసును వెనక్కి తీసుకున్నారు. ఇటీవలే మీ వాళ్లు కడప కోర్టులో గ్యాగ్ ఆర్డర్స్ కోరుతూ పిటిషన్ వేసి, కోరుకున్న విధంగానే కోర్టుతో ఆదేశాలు తెప్పించుకున్నారు.. మళ్లీ మీరే వివేకా అంశంపై మాట్లాడతారు. మీకు కోర్టులంటే, పోలీసులంటే, సీబీఐ అంటే గౌరవం లేదా? వివేకాను చంపింది వీళ్లు, చంపించింది వీళ్లు అని సీబీఐ వాళ్లు చెబుతున్నారు... కానీ మీరేమో సీబీఐపై నమ్మకం లేదన్నట్టుగా అవినాష్ రెడ్డి నిర్దోషి అని చెబుతారు. ఇక ఏ వ్యవస్థపై నమ్మకం ఉంది మీకు అని జగన్‌ను సునీత సూటిగా ప్రశ్నించారు.ఒకవేళ వివేకాను చంపింది మీరు చెబుతున్నట్లుగానే నా భర్త రాజశేఖర్‌రెడ్డి, లేక వాళ్ల అన్నయ్య శివప్రకాశ్‌రెడ్డి అయితే ముఖ్యమంత్రిగా ఉన్న మీరు అరెస్ట్ చేయించొచ్చు కదా! ఈ దాగుడు మూతలు ఎందుకు? తప్పు చేసి ఉంటే ఎవరికైనా శిక్ష పడాల్సిందే. అవినాష్‌రెడ్డి చిన్నపిల్లవాడు అంటారు. ఎంపీగా పోటీ చేస్తుండడం ఇది మూడోసారి. చిన్నపిల్లవాడైతే స్కూలుకు వెళ్లాలి కానీ ఎన్నికల్లో పోటీ చేయరు. నిందితులు అని సీబీఐ చెప్పినవాళ్లను మీరెందుకు వెనకేసు కొస్తున్నారు? పైగా, మేం విపక్షాలతో చేయి కలిపామంటున్నారు. మీ చిన్నాన్నను గొడ్డలితో అతి కిరాతకంగా నరికి చంపారు.

ఐదేళ్లుగా మేం పోరాడుతుంటే ఇప్పుడు మీకు ఈ విషయంలో రాజకీయాలు కనిపిస్తున్నాయి. ఈ ఎన్నికల సందర్భంగా నేను విజ్ఞప్తి చేసేది ఏంటంటే... నిందితులు అని సీబీఐ పేర్కొన్న వాళ్లను ఎన్నికల్లో పోటీచేసే అవకాశం ఇవ్వకండి... వారికి ఓట్లు వేయకండి. నేను ఈ ఎన్నికల్లో మద్దతు ఇచ్చేది ఒక్క షర్మిలకు మాత్రమే. ఈ ఎన్నికల్లో షర్మిల గెలిస్తే వివేకానందరెడ్డి కోరిక తీరుతుందని సునీతారెడ్డి స్పష్టం చేశారు.

### నుదుటిపై బ్యాండేజి తీసేయండి

సీఎం జగన్ నుదిటిపై చిన్న గాయానికి బ్యాండేజ్ ఇంకా ఎన్ని రోజులు ఉంచుకుంటారని డాక్టర్ సునీత ఎద్దేవా చేశారు. ఆ బ్యాండేజ్ తీసేస్తే గాయానికి గాలి తగిలి ఎండిపోతుంది, త్వరగా మానిపోతుందని సలహా ఇచ్చారు.

సీఎం జగన్‌పై ఏప్రిల్ 13న విజయవాడలో గుర్తుతెలియని వ్యక్తులు రాయి విసరగా నుదుటిపై గాయం కావడం తెలిసిందే. ఆయన ఇప్పటికీ నుదుటిపై బ్యాండేజితోనే దర్శనమిస్తున్నారు. దీనిపై ఇవాళ వివేకా కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి స్పందించారు.

## టీడీపీ కార్యకర్తలపై
# వైసీపీ శ్రేణుల రాళ్లదాడి
### తిరుపతిలో ఉద్రిక్తత



తిరుపతి: నామినేషన్ వేసేందుకు టీడీపీ, వైసీపీ అభ్యర్థులు ఒకే సమయంలో చేరుకోవడంతో తిరుపతిలో గురువారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. చంద్రగిరి అభ్యర్థులు పులివర్తి నాని (టీడీపీ), చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి (వైసీపీ) నామినేషన్ వేసేందుకు తిరుపతి ఆర్డీవో కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ముందుగా మోహిత్‌రెడ్డితో పాటు ఆయన తండ్రి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కార్యాలయానికి రాగా...కొద్ది సేపటికి పులివర్తి నాని, చిత్తూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థి వరప్రసాదరావు వచ్చారు. ఈ నేపథ్యంలో ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. ఈ క్రమంలో మోహిత్‌రెడ్డి వెనుక ఉన్న కొందరు వైకాపా కార్యకర్తలు టీడీపీ జెండాలను కింద వేసి తొక్కారు.

దీనిపై నాని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత టీడీపీ కార్యకర్తలపై వైసీపీ కార్యకర్తలు రాళ్లతో దాడి చేశారు. సమీపంలో మురుగుకాల్వ కల్వర్టు నిర్మాణానికి ఉంచిన కంకర రాళ్లను విసిరారు. టీడీపీ కార్యకర్తలు ఎదురుదాడికి దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు స్వల్ప లాఠీఛార్జి చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. దాదాపు రెండుగంటల పాటు ఘర్షణ జరిగింది. ప్రధాన పార్టీలైన టీడీపీ, వైసీపీ అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ, ప్రదర్శనకు ఒకే సమయంలో పోలీసులు అనుమతివ్వడంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

# టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనబాక లక్ష్మి

**-బాపట్ల పార్లమెంటు అధ్యక్షుడిగా సలగల రాజశేఖర్**
**-రాష్ట్ర కమిటీలోకి పలువురు నేతలు**

అమరావతి(చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మిని, పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షుడిగా సలగల రాగశేఖర్‌బాబును నియమించారు. అదే విధంగా పార్టీ రాష్ట్ర కమిటీలోకి కొత్తగా పలువురిని తీసుకున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు.

| సంఖ్య | నియోజకవర్గం | పేరు | హోదా |
|---|---|---|---|
| 1 | కళ్యాణదుర్గం | ఉన్నం మారుతి చౌదరి | రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి |
| 2 | తిరుపతి | కోడూరు బాల సుబ్రహ్మణ్యం | రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి |
| 3 | గుంటూరు వెస్ట్ | కనపర్తి శ్రీనివాసరావు | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 4 | ఆదోని | మాన్వి దేవేంద్రప్ప | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 5 | ఆదోని | గుడిసె ఆది కృష్ణమ్మ | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 6 | శృంగవరపుకోట | ఇందుకూరి సుబ్బలక్ష్మి | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 7 | అనంతపురం అర్బన్ | ఎ.కె. ఎం జకీవుల్లా | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 8 | మైలవరం | జంపాల సీతారామయ్య | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 9 | మైలవరం | కె.వి.వి. సత్యనారాయణ రావు (విజయ్ బాబు) | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 10 | ఆత్మకూరు | పుట్టం బ్రహ్మానంద రెడ్డి | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి |
| 11 | పూతలపట్టు | గుర్రం వెంకటేష్ | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 12 | అనంతపురం అర్బన్ | కేసనపల్లి జయరామ్ నాయుడు | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 13 | పెడన | బూరగడ్డ కిషన్ తేజ | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 14 | పాడేరు | కోటగుల్లి సుబ్బారావు | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 15 | ఆదోని | కల్లపరి బుద్ధారెడ్డి | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 16 | పాడేరు | కిలో వెంకట రమేష్ నాయుడు | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 17 | పత్తికొండ | కె. శిమ్మయ్య చౌదరి | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 18 | రాజంపేట | చప్పిడి మహేష్ నాయుడు | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 19 | కనిగిరి | దొడ్డా వెంకట సుబ్బారెడ్డి | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 20 | అమలాపురం | డాక్టర్ అయితాబత్తుల సత్యశ్రీ | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 21. | విజయనగరం | గేదల శ్రీనుబాబు | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 22. | బొబ్బిలి | మోజూరు తేజోవతి | రాష్ట్ర పార్టీ కార్యదర్శి |
| 23 | హిందూపురం | బి.వి రాముడు | రాష్ట్ర పార్టీ మీడియా కోఆర్డినేటర్ |

# వైసీపీని చిత్తుగా ఓడించేందుకు యువత సిద్ధం

**- తెలుగుయువత నేత వల్లూరి కిరణ్**



అమరావతి(చైతన్యరథం): ఎన్నికలకు ముందు 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానన్న జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పి నిరుద్యోగుల్ని నిలువునా ముంచారని టీడీపీ యువనేత వల్లూరి కిరణ్ మండిపడ్డారు. గురువారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.....జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి 5 ఏళ్లవుతున్నా..ఇంతవరకు ఒక్క జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదన్నారు. మెగా డీఎస్సీ అన్న జగన్ రెడ్డి..ఐదేళ్లలో కనీసం ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయలేదు. వైసీపీ పాలనలో యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు లేక నిరాశ నిస్పృహలో కూరుకుపోయారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక ప్రకారం గ్రాడ్యుయేట్లలో 24 శాతం నిరుద్యోగంతో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో ఉంది. రాష్ట్రంలో పట్టభద్రుల నిరుద్యోగిత జాతీయ సగటు కంటే 11 శాతం అధికంగా ఉంది. బీహార్, పశ్చిమ బెంగాల్ రెండు రాష్ట్రాల్లో కలిపి నిరుద్యోగుల ఆత్మహత్యల కంటే ఏపీలోని నిరుద్యోగుల ఆత్మహత్యలే ఎక్కువ. నిరుద్యోగుల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఏపీ 12 వ స్థానంలో ఉంది, గతేడాది దేశవ్యాప్తంగా 15,783 మంది ఆత్మహత్యలు చేసుకుంటే అందులో 2.30 శాతం మంది మన రాష్ట్రం వారే. డిగ్రీ, పీజీ, బీటెక్, ఎంటెక్ వంటి కోర్సులు చదివి కొంత హమాలీ పనులు, పొలం పనులకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. లక్షకుపైగా ఎస్సీ,ఎస్టీ,బ్యాక్ లాగ్ పోస్టులు ఖాళీలున్నా..భర్తీ చేయకుండా ఆవర్గాల యువతకు ద్రోహం చేశారు. నాడు హోదాతోనే ఉద్యోగాల విప్లవం అన్న జగన్ నేడు హోదాపై ఎందుకు నోరు మెదపటం లేదు? వైసీపీ ఎంపీలు ప్రధాని కాళ్లకు మొక్కటం తప్ప ఏనాడైనా పార్లమెంట్ లో హోదా గురించి కేంద్రాన్ని ప్రశ్నించారా? యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించకపోగా రాష్ట్రాన్ని గంజాయి,హెరాయిన్, డ్రగ్స్, నాసికరం మద్యంకి నిలయంగా మార్చి యువతను నిర్వీర్యం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించేందుకు యువత సిద్ధంగా ఉన్నారని వల్లూరి కిరణ్ అన్నారు.

### యానాది కులానికి చెందిన మునిసిపల్ చైర్‌పర్సన్‌ను అవమానించిన
# మేకపాటిపై తక్షణం కేసు నమోదు చేయాలి

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి డిమాండ్
- 10 రోజులవుతున్నా మీనమేషాలు లెక్కిస్తున్న పోలీసులు
- ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా రాజారెడ్డి రాజ్యాంగమే అమలు చేస్తారా?
- నేషనల్ ట్రైబల్ కమిషన్‌లో ఫిర్యాదు చేస్తాం



అమరావతి (చైతన్యరథం): జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కులవివక్ష కోరలు విప్పి బుసలు కొడుతోందని, అందుకే ఆయన పార్టీలోని నాయకులు పెత్తందారీ పోకడలతో కింది కులాల వారిని అవమానిస్తూ.. పైశాచిక ఆనందం పొందుతున్నారని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డాక్టర్ కొండారెడ్డి నరహరి ప్రసాద్ ధ్వజమెత్తారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు మునిసిపల్ చైర్‌పర్సన్, యానాది కులానికి చెందిన మహిళ వెంకట రమణమ్మపై వైకాపా సీనియర్ నేత మేకపాటి రాజమోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను కొండారెడ్డి తీవ్రంగా ఖండించారు. 2023, మే నెలలో ఆత్మకూరు వైకాపా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పత్రికా సమావేశంలో ఆత్మకూరు మునిసిపల్ చైర్ పర్సన్, యానాది మహిళ అయిన గోపారం వెంకటరమణమ్మను నిలబెట్టి అవమానించారు. ఆత్మకూరు ప్రథమ మహిళ వెంకటరమణమ్మ యానాది కులానికి చెందిన మహిళ అయినందుకే నాడు ఎమ్మెల్యే ఆమెను తీవ్రంగా అవమానించారు. తనకు కుర్చీ వేయాలని రెండు సార్లు అడిగినప్పటికీ ఆమెకు కుర్చీ వేయలేదు. దీనితో ఆమె ఎంతో మనోవేదనకు గురై కన్నీళ్లు పెట్టుకుంది. నేడు అదే యానాది మహిళ వెంకట రమణమ్మను మేకపాటి రాజమోహన్‌రెడ్డి తీవ్ర అభ్యంతరకర పదజాలంతో అవమానించారు. యానాదోళ్ల అమ్మాయి నెత్తిన రూపాయి పెడితే ఐదు పైసలకు విలువ చేయదు అని మాట్లాడటం కుల అహంకారానికి నిదర్శనం. మేకపాటి కుటుంబంలోని మహిళలను ఉద్దేశించి ఇలా మాట్లాడితే ఆయన ఊరుకుంటాడా? యానాది కులానికి చెందిన మహిళలకు గౌరవం ఉండదా? మేకపాటి కుటుంబం చెప్పిందే గిరిజనులు చేయాలా? యానాదులకు నచ్చిన పార్టీలో చేరకూడదా? రాజమోహన్‌రెడ్డి యానాది మహిళను అవమానించి పది రోజులు కావస్తున్నా పోలీసులు ఎందుకు కేసు నమోదు చేయలేదు? ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా ఇంకా పోలీసులు రాజారెడ్డి రాజ్యాంగాన్నే అమలు చేస్తున్నట్లు ఉంది. ఇది చాలా దుర్మార్గం. గిరిజన మహిళను అవమానించడం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం సెక్షన్-3 ప్రకారం శిక్షార్హం అని ఆత్మకూరు పోలీసులకు తెలియదా? వైసీపీ విధానాలు నచ్చకే వెంకటరమణమ్మ తెలుగుదేశం పార్టీలో చేరారు. రాబోయే ఎన్నికల్లో గిరిజనులు వైసీపీకి వ్యతిరేకంగా ఓట్లు వేసి ఆ పార్టీ పెత్తందారీ విధానాలకు చెక్ పెట్టాలి. ఇప్పటికైనా గిరిజన మహిళను అవమానించిన మేకపాటి రాజమోహన్‌రెడ్డి బేషరతుగా వెంకటరమణమ్మకు క్షమాపణలు చెప్పాలి. పోలీసులు వెంటనే రాజమోహన్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలి. లేదంటే ఈ వ్యవహారంపై ట్రైబల్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని కొండారెడ్డి చెప్పారు.





రైల్వేకోడూరు కూటమి ఉమ్మడి ఎన్నికల ప్రచార సభలో పాల్గొనేందుకు
రాజంపేట నుండి ఒకే చాపర్ లో బయలుదేరిన చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ , కిరణ్ కుమార్‌రెడ్డి.



మా ఇద్దరినీ కలవాలని మీకెంత కుతూహలంగా ఉందో, మిమ్మల్ని కలవడానికి మాకూ అంతే ఉత్సాహంగా ఉంది. ఈ పరుగు మే 13 వరకూ ఇంతే కసిగా సంకల్ప దిశగా సాగాలి. రాష్ట్రంలో అన్నిచోట్ల నుంచీ వైసీపీ ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు మొదలైంది. మహోధృతమైన ప్రజా తిరుగుబాటులో జగన్‌రెడ్డి కొట్టుకుపోవడం ఖాయం. కూటమి కొట్టే దెబ్బతో డ్రామాల కంపెనీ వైసీపీకి తాళం పడాలి. విధ్వంసమైన రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి.. ముసలీ ముతకా.. చిన్నా చితకా.. తల్లీ చెల్లీ.. అన్నా తమ్ముడూ.. అవ్వా తాతా.. భార్యా భర్తా.. ఒక్కరేంటి రాష్ట్రం మొత్తం కదుల్తోంది. ఐదుకోట్ల ఆంధ్రుల ఏకైక సంకల్పం -రాష్ట్ర పునర్నిర్మాణం.

రావణ సంహారానికి -రాముడొక్కడు చాలు. కానీ-వానరులు, వన్యమృగాలు, పక్షులు ప్రాణులు.. ఇలా సమస్త జీవకోటి దండుకట్టింది రాముడి బలం చాలదని కాదు. అసుర సంహార ఘట్టంలో రామపక్షాన నిలవాలన్న సంకల్పం. నవ్యాంధ్రలో మూడు పార్టీల దండు కట్టింది -జగన్ అతి బలవంతుడనీ కాదు, అతనిని ఎదుర్కోలేకా కాదు. నవ్యాంధ్ర పునర్నిర్మాణానికి సాగే జగనాసుర వధ ఘట్టంలో ప్రతి ఒక్కరినీ భాగస్వామిని చేయాలని. నియంతను నిర్మూలించి ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలని ప్రతినబూనదాం. -ప్రజల చేత.. ప్రజల కొరకు.. ప్రజలు సాగించే చారిత్రక ఎన్నికల సమరమిది.

అగ్రనేతల పిలుపు.. నవ్యాంధ్రకు మేల్కొలుపు!!







చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### కటిక పేదల కక్షసాధింపు!

[illegible]

# గజనీని మరిపిస్తున్న జగనీ!

[illegible]

[illegible]

- 'ప్రవవి'

[illegible]

## మాటకు మాట



కరవు ప్రాంతంగా ఉన్న పులివెందులకు కృష్ణా జలాలు తీసుకొచ్చాం...: జగన్మోహన్ రెడ్డి



[illegible]

# ఎవరి ఆస్తులు ఎవరు పంచుతారో జూన్ 4న తెలుస్తుంది

- అర మీసం తీయించుకునేందుకు బ్లేడ్ సిద్ధంగా ఉంచుకో ప్రకాష్ రెడ్డి
- ప్రతి చేనుకు నీరు ఇస్తాం.. పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పిస్తాం
- రాప్తాడు సాక్షిగా ఇదే నా హామీ.... మాజీ మంత్రి పరిటాల సునీత



**రాప్తాడు (చైతన్యరథం):** ఎవరి ఆస్తులు ఎవరు పంచుతారో జూన్ 4వ తేదీన తెలుస్తుందని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి మాజీ మంత్రి పరిటాల సునీత స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మాజీ మంత్రి పరిటాల సునీత నామినేషన్ ప్రక్రియ వేలాది మంది జన సందోహం మధ్య సాగింది. పరిటాల సునీత తన స్వగ్రామం రామగిరి మండలం వెంకటాపురంలో పరిటాల శ్రీరామ్, ఇతర కుటుంబ సభ్యులు, టీడీపీ శ్రేణులతో కలసి ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో మరియు పరిటాల ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరారు. వేలాది మంది టీడీపీ శ్రేణుల మధ్య రామగిరి, ఎన్ఎస్ గేట్, మరూరు టోల్ గేట్ మీదుగా రాప్తాడు వరకు ఈ ప్రదర్శన సాగింది. బెంగళూరు జాతీయ రహదారి మొత్తం పసుపు మయంగా మారింది. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు, అలాగే జనసేన, బీజేపీ నాయకులు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మార్గమధ్యలో ప్రతి గ్రామంలోనూ పరిటాల సునీతతో పాటు పరిటాల శ్రీరామ్, సిద్ధార్థ కు ప్రజలు నీరాజనాలు పలికారు. ఉదయం 11.30 గంటలకు రాప్తాడు తహసిల్దార్ కార్యాలయంలో సునీత నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ర్యాలీగా ఐచర్ షోరూం సమీపంలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి చేరుకొన్నారు.

**ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ..** మా కుటుంబంపై మీరు చూపిస్తున్న ఈ ప్రేమకు మేము ఎప్పుడూ రుణపడి ఉంటామని ఉద్వేగంగా మాట్లాడారు. పార్టీ కోసం... మా కుటుంబం కోసం.. నిలబడుతున్న మీ అందరికీ ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని స్పష్టం చేశారు. అధికారంలోకి రాగానే మొదటగా పేరూరు డ్యామ్ కు నీరు తీసుకువచ్చి ప్రతి చేనుకు నీరు ఇస్తామని, ప్రతి రైతుకు పనికల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల బెదిరింపుల వల్ల వెళ్ళిపోయిన జాకీ పరిశ్రమ స్థానంలో ఇతర పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పిస్తామన్నారు. రూరల్ ప్రాంతంలో ఉన్న తాగినీటి సమస్యను కచ్చితంగా తీరుస్తామన్నారు. ఓడిపోతే మీసం తీయించుకుంటానని సవాళ్లు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి.. దానికి సిద్ధంగా ఉండాలన్నారు. కచ్చితంగా రాప్తాడు నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలవబోతున్నామని.. మీకు ఏ కష్టం వచ్చినా నాతో పాటు పరిటాల శ్రీరామ్ కూడా అండగా ఉంటారని పరిటాల సునీత స్పష్టం చేశారు. పార్లమెంటు పరిధిలో అభివృద్ధికి పార్థసారథి కూడా కట్టుబడి ఉంటారని ఆమె భరోసా ఇచ్చారు..

**ప్రకాష్ రెడ్డి మీసం తీయించుకోవడానికి బ్లేడ్ సిద్ధమా.. పరిటాల శ్రీరామ్**

రాప్తాడులో నామినేషన్ రోజు వచ్చిన జనం చూస్తుంటే తమకు ఒక విజయోత్సవంలా కనిపించిందని పరిటాల శ్రీరామ్ అన్నారు. ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించే విధంగా పసుపు జెండాలు వెంకటాపురం నుంచి రాప్తాడు వరకు కనిపించాయని అన్నారు. ఈ జన స్పందన చూస్తుంటే కచ్చితంగా రాప్తాడు నియోజకవర్గంలో రికార్డు స్థాయి మెజారిటీ ఉండబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు నియోజకవర్గంలో ఒక రాక్షస పాలన అంటే ఏంటో చూశారని అన్నారు.రాజకీయాల్లో ఇంత నీచ స్థాయి ఉంటుందా అని మాట్లాడుకునే విధంగా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఐదేళ్ల పాలన ఉందని శ్రీరామ్ విమర్శలు చేశారు. మరో 20 రోజులు ఓపిక పట్టాలని.. ప్రజాపాలన వస్తుందని ఈ రాక్షస పాలనకు ముగింపు పలుకుదామన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మా ఆస్తులు పంచడం సంగతి అటుంచితే.. ఎన్నికల ఫలితాలు తర్వాత నీ అక్రమ ఆస్తులు కచ్చితంగా ప్రజలే కొల్లగొట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఎన్నికల్లో ఓడిపోతే అర మీసం తీసుకుంటానని మాటలు చెప్పడం కాదని.. మీసం తీయించడానికి కత్తులు కూడా సిద్ధం చేసుకోవాలని సూచించారు...

**పార్లమెంటులోని అన్ని స్థానాల్లో గెలుపు మాదే.. బి.కె. పార్థసారథి**

హిందూపురం పార్లమెంటులో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశంపార్టీ భారీ మెజార్టీతో గెలవబోతోందని టిడిపి ఎంపీ అభ్యర్థి బి.కే.పార్థసారథి అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి నామినేషన్ కు వచ్చిన జనం కంటే రెట్టింపుగా సునీత నామినేషన్ కు వచ్చారని.. ఈ స్పందన చూస్తుంటేనే రాప్తాడులో ఎంత మెజారిటీ వస్తుందో ఊహించుకోవచ్చన్నారు. పరిటాల సునీత మంత్రిగా ఉన్న సమయంలో ఇక్కడ ఎంత అభివృద్ధి జరిగిందన్నది నేను స్వయంగా చూశానన్నారు. అలాంటి నాయకురాలిని మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. సమయాభావం వల్ల పార్లమెంట్ పరిధిలోని అన్ని గ్రామాలకు రాలేకపోతున్నానని... కచ్చితంగా గెలుపు తర్వాత ప్రతి గ్రామానికి వచ్చి మీ సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామన్నారు. కార్యకర్తలు ప్రతి ఒక్కరూ మీరే అభ్యర్థిగా భావించే ప్రచారాలు నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధికి తనవంతుగా కచ్చితంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## అమిలినేని సురేంద్రబాబు భారీ నామినేషన్ ర్యాలీ

- కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు



**కళ్యాణదుర్గం (చైతన్యరథం):** కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న వాల్మీకి అని చెప్పుకుని ఓటు అడుగుతున్న రంగయ్య గారు ఇక్కడ ఒక వాల్మీకి మున్సిపల్ చైర్మన్ అయితే కనీసం కుర్చీ కూడా లేకుండా చేసిన మంత్రి ఉషాశ్రీ చరణ్ తో కానీ, వాళ్ళ ముఖ్యమంత్రితో కానీ మాట్లాడలేదంటే వాల్మీకులు అని చెప్పి ఓటు అడగడం దారుణమని కళ్యాణదుర్గం బీజేపీ, జనసేన పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు ఎద్దేవా చేశారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా మారుస్తా, మున్సిపాలిటీ స్థలాన్ని అభివృద్ధి చేసి మంచి కాంప్లెక్స్ కట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తా.. కళ్యాణదుర్గం ప్రాంతం తెలుగుదేశం పార్టీకి కంచుకోట అలాంటి చోట కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకుంటా... అభివృద్ధే నా అజెండాగా పనిచేసి ఈ ప్రాంత ప్రజలకు నిజాయితీగ సేవ చేసి, ప్రజల మనస్సులో నిలబడతానాని మాటిస్తున్నా.. ఎండను సైతం లెక్క చేయకుండా వచ్చిన ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైసీపీ ప్రభుత్వం ఉరవకొండ అభివృద్ధిని విస్మరించింది

- మండిపడ్డ పయ్యావుల కేశవ్



**ఉరవకొండ (చైతన్యరథం):** వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి అసమర్థుడని, ఆయన్ను ఈ ఎన్నికల్లో ఓడిస్తేనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం అవుతుందని టీడీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన నియోజకవర్గంలో పర్యటించారు. ఇప్పటి వరకు ఈ నియోజక వర్గంలో ఏ అభివృద్ధి జరిగినా అది మేమే చేశామన్నారు. భవిష్యత్తు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తాను ఈ ప్రాంతానికి ప్రజల తరపున పెద్ద కూలీగా నిలుస్తానన్నారు. వైసీపీ ప్రభుత్వం ఉరవ కొండ అభివృద్ధిని విస్మరించిందన్నారు. జీబీసీ రైతులను నట్టేట ముంచారన్నారు. కరవు తాండవిస్తున్నా రైతులకు పంట నష్ట పరిహారం అందించ లేదన్నారు. చేనేత కార్మికుల సంక్షేమాన్ని మరిచారని విమర్శించారు. ఉరవకొండలో 1994 నాటి ఫలితాలే వెలువడనున్నాయని స్పష్టం చేశారు. ఇక్కడ, పైన కూటమి విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపీఐడీసీ రాష్ట్ర మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం, టీడీపీ నాయకులు రేగటి నాగరాజు, యర్రగుంట్ల వెంకటేశ్, ప్రతాప్నాయుడు, సుంకురత్నమ్మ, శ్రీధర్ చౌదరి, నెట్టెం రాంబాబు, బోస్, సుధాకర్, చిన్న మారయ్య, తిప్పయ్య, మల్లికార్జున, పెద్దకోట్ల రాజేశ్, తాజ్, కుళ్లాయప్ప, సుంకన్న, బ్రహ్మయ్య, మదమంచి శ్రీనివాసులు, గొర్తి రంగ నాయకులు, మోపిడి శ్రీనివాసులు, ప్యారం కేశవ తదితరులు పాల్గొన్నారు.

## పసుపు మయమైన మంత్రాలయం

**మంత్రాలయం (చైతన్యరథం) :** మంత్రాలయం మార్పు కోసం అన్యాయాలు, అక్రమాలకు ముగింపు చెప్పడానికి కర్నూలు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్క రెడ్డి, ఎమ్మెల్సీ బిటి నాయుడు, హైకోర్టు సీనియర్ న్యాయవాది పురుషోత్తం రెడ్డి సమక్షంలో మంత్రాలయం ఉమ్మడి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్రరెడ్డి నామినేషన్ వేశారు. మంత్రాలయం మొత్తం పసుపు మాయమైపోయింది. వేలాదిగా టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు కార్యకర్తలు తరలివచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలగయ్య, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమకాంత్‌రెడ్డి, కోసిగి మాజీ సర్పంచ్ మరియు పార్లమెంటు ఉపాధ్యక్షులు ముత్తురెడ్డి, మాజీ డిసిసి నీటి సంఘం అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, టీడీపీ యువ నాయకులు రామకృష్ణరెడ్డి, దీపక్ తేజ, తెలుగు యువత సతీష్ నాయుడు, సురేష్ నాయుడు,యువనాయకులు రాకేష్ రెడ్డి, తోవి రామకృష్ణ, పెద్దకడుబుర్ హనుమంత్ రెడ్డి, విజయ్, పెద్ద ఎత్తున మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సంక్షేమాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

- పుట్టపర్తిలో పల్లె సిందూరరెడ్డి తరుపున ఎన్నికల ప్రచారం చేపట్టిన పల్లె రఘునాథ్ రెడ్డి



**పుట్టపర్తి (చైతన్యరథం):** నల్లమాడ మండలం ఎర్రవంకపల్లిలో పుట్టపర్తి నియోజకవర్గం కూటమి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డికి మద్దతుగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, టీడీపీ యువనాయకులు పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియజేశారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతిఒక్కరికి సూపర్ సిక్స్ పథకాలను అందిస్తామని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో దోచుకోవడం తప్ప సాధించింది శూన్యమన్నారు. జగన్ అరాచక పాలనతో రాష్ట్రం మరో 20 ఏళ్లు వెనక్కి పోయిందని, యువత భవిష్యత్తు సర్వనాశనమైందన్నారు. రాష్ట్రంలో ఉపాధి లేక అనేక మంది యువత నేడు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారని, టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. నాడు చంద్రబాబు అనంతపురానికి కీయా పరిశ్రమ తీసుకొచ్చారని, దాని అనుబంధ సంస్థలు అనంతపురంలో పరిశ్రమలు స్థాపించకుండా వైసీపీ నాయకులు అడ్డుకున్నారని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదని పల్లె రఘునాథ్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రాభివృద్ధి జరగాలన్నా... సంక్షేమం అందాలంటే అది ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని, చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందామని పల్లె రఘునాథ్ రెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే

# రోజుకు 10 గంటల నీటి సరఫరా

- ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్తో పాటుగా బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తాం
- 5వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో తూర్పు నియోజకవర్గ గద్దె రామ్మోహన్



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రోజుకు 10 గంటలకు పైగానే నీటిని సరఫరా చేస్తామని తూర్పు నియోజకవర్గ గద్దె రామ్మోహన్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్తో పాటుగా బీసీ సబ్ ప్లాన్ను అమలు చేస్తామని ఆయన చెప్పారు.

గురువారం ఉదయం 5వ డివిజన్ క్రీస్తురాజపురంలోని నవతా బోసు ఇంటి సమీపంలో గద్దె రామ్మోహన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు, ఎంపిగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆయన కోరారు.

ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ కొండ ప్రాంతాల్లో రోజులో కనీసం 10 గంటలు నీరు అందిచేలా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చూస్తామని చెప్పారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హాయంలోనే తూర్పు నియోజకవర్గంలో రెండు ఓవర్హెడ్ ట్యాంక్లను నిర్మాణం చేశామన్నారు. క్రీస్తురాజపురం కొండపై మరో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి రూ.3 కోట్లు నిధులు కేటాయించి శంకుస్థాపన చేశామని, ఈ లోగా ఎన్నికలు రావడంతో పనులు ఆగాయన్నారు. ప్రభుత్వం మారడంతో జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ఆ నిధులను మరో పనికి మళ్ళించుకుని రిజర్వాయర్ నిర్మాణ పనులను పక్కన పెట్టారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం తథ్యమని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కాగానే వాటర్ ట్యాంక్ నిర్మాణం చేస్తామన్నారు. కొండ ప్రాంతంలో మెట్లు, రెయిలింగ్స్ను అధునాతన టెక్నాలజీతో నిర్మాణం చేస్తామని గద్దె రామ్మోహన్ అన్నారు. జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీ సబ్ నిధులను రద్దు చేశాడన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు జరగడం లేదన్నారు. జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 27 ఎస్సీల సంక్షేమ పథకాలను రద్దు చేసిందని చెప్పారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీల కోసం గతంలో అమలు చేసిన అన్ని సంక్షేమ పథకాలతో పాటుగా మరికొన్ని పథకాలను అమలు చేస్తామని చెప్పారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలలో ఏవిధమైన కోతలు లేకుండా తెల్ల రేషన్ కార్డు ఉంటే చాలు ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారందరికి అందిస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి తూర్పు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా నన్ను, విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని)లను అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నందిపాటి దేవానంద్, ముమ్మనేని ప్రసాద్, అల్లిపల్లి రామకృష్ణ, గుడిపాటి కెనడీ, టి.రామకృష్ణ, కోడూరు సుబ్రమణ్యం, షేక్ షరీఫ్, రాచమల్లు ఆంజనేయులు, బి, వంశీ, పి. కోటేశ్వరరావు తదితరులు గద్దె రామ్మోహన్ వెంట ప్రచారం నిర్వహించారు.

## సుబాబుల్ తోటలు దగ్ధం

- 250 పైగా ఎకరాల్లో సుబాబుల్ అగ్నికి ఆహుతి
- అందుబాటులో లేని అగ్నిమాపక శకటాలు
- కోట్ల రూపాయల పంట భుగ్గిపాలు
- అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన సౌమ్య
- రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్



**వీరులపాడు (చైతన్యరథం) :** వెల్లంకి వద్ద బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో భారీ ఆస్తి నష్టం సంభవించింది. వెల్లంకి - గోకరాజుపల్లి మధ్య సుబాబుల్ తోటలకు అంటుకున్న మంటలు చుట్టుపక్కల తోటలకు వ్యాపించడంతో సుమారు 250 పైగా ఎకరాల్లోని సుబాబుల్ అగ్నికి ఆహుతై రైతులు లబోదిబోమన్నారు. విషయం తెలుసుకున్న కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య ఘటనపై విచారం వ్యక్తం చేశారు. కోట్ల రూపాయల పంట భుగ్గిపాలు కావడంతో రైతుల బాధలు వర్ణనాతీతమన్నారు. అగ్ని మాపకశాఖ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ, సకాలంలో స్పందించని అధికారుల తీరుపై మరియు అగ్నిమాపక శకటం అందుబాటులో లేదని చెప్పిన విధానంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదుకోకుంటే ఆత్మహత్యలే శరణ్యమంటున్న రైతులను నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సౌమ్య డిమాండ్ చేశారు.

## పరిశ్రమలు స్థాపించి ఉద్యోగాలు కల్పిస్తాం

- టీడీపీ అర్బన్ అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్



**అనంతపురం (చైతన్యరథం):** నగరంలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని టిడిపి అర్బన్ అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం నిరుద్యోగ చైతన్య యాత్ర పేరుతో వైసీపీ ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకు జరిగిన అన్యాయంపై జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనంతపురంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుని ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని ప్రజలను కోరారు.

## జగన్ పాలనతో జనం విసిగిపోయారు

- చంద్రబాబు నాయకత్వం కోసం ప్రజలు ఎదురు చూపు
- 38వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం (చైతన్యరథం) :** ఐదేళ్ల జగన్ పాలనతో విసిగిపోయిన ప్రజలు నారా చంద్రబాబు నాయుడి పాలన కోసం ఎదురు చూస్తున్నారని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇన్ఛార్జ్ అనుశ్రీ సత్యనారాయణ అన్నారు. స్థానిక 38వ డివిజన్లో బీసీ సెల్ అధ్యక్షులు బుడ్డిగ రవి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడ్డిగ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో టీడీపీ నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు పర్యవేక్షణలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ తదితరులతో కలిసి డివిజన్లోని ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, కమలం గుర్తుపై ఓట్లు వేసి దగ్గుబాటి పురంధేశ్వరిని ఎంపీగా గెలుపించాలని ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్, అనుశ్రీ మాట్లాడుతూ ఐదేళ్ల సైకో జగన్ పాలనతో విసిగి వేసారిన ప్రజలు చంద్రబాబు నాయకత్వంలోని టీడీపీ వైపు చూస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించిన జగన్రెడ్డి తన కుటుంబంలోనే నెగ్గలేక, చెల్లెళ్లు అడిగే ప్రశ్నలకు బదులివ్వలేక నీళ్లు నములుతున్నాడని ఎద్దేవా చేశారు. వైసీపీకి ఓటేస్తే విధ్వంసమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ రాష్ట్ర భవిష్యత్ గురించి ఆలోచించాలని పిలుపునిచ్చారు. టీడీపీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆంధ్ర రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని ఆరోపించారు. వైసీపి పాలనలో సామాన్య ప్రజలకు రక్షణ లేదన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే విధ్వంసానికి ఓటు వేసినట్లేనని అన్నారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి చేసే టీడీపిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. సుందరీకరణకు, అభివృద్ధికి తేడా తెలియని మార్గాని భరత్ రామ్ వంటి వారు రాజకీయాలకు పనికిరానని, ప్రజా ప్రతినిధులుగా అస్సలు పనికిరారన్నారు. అటువంటి తప్పులు తాము చేయమని, అసలైన అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తామన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి విజయం చేకూర్చి అభివృద్ధికి పునాదులు వేయాలని, దాని ద్వారా ప్రజా సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవిన సోమశేఖర్, చిట్టాబత్తిన గాంధీ, నిమిషకవి వెంకటేష్, రమణమూర్తి, వీర బాబు, ప్రసాద్, ఎస్కె భాను, భాస్కరమ్మ, చంటి, వరలక్ష్మి, అమ్మాజీ, సింహా గణేష్, వై సూర్యచంద్రరావు అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరులో నామినేషన్ వేసేందుకు ప్రయత్నించిన విడదల రజని అనే మహిళ

- తన భార్యను అపహరించారంటున్న భర్త
- గుంటూరులో ఆసక్తికర పరిణామం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన అను రాఘవరావు అనే వ్యక్తి
- తన భార్యను కారులో తీసుకెళ్లారని వెల్లడి



**గుంటూరు (చైతన్యరథం):** గుంటూరులో పశ్చిమ అసెంబ్లీ స్థానంలో అత్యంత ఆసక్తికర పరిణామం జరిగింది. గుంటూరు పశ్చిమ స్థానానికి నామినేషన్ వేసేందుకు విడదల రజని (మంత్రి కాదు) అనే మహిళ ప్రయత్నించింది. అయితే తన భార్య విడదల రజనిని నామినేషన్ దాఖలు చేయనివ్వకుండా కొందరు వ్యక్తులు అపహరించారంటూ ఏసుభక్త నగర్కు చెందిన అను రాఘవరావు అనే వ్యక్తి నగరంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన భార్యను కారులో తీసుకెళ్లారని రాఘవరావు ఆరోపించాడు. దీనిపై న్యాయవాది శోభారాణి స్పందించారు. నామినేషన్ వేయకుండా ఓ మహిళను అడ్డుకోవడం దారుణమని పేర్కొన్నారు. వైసీపీ నేతలు, పోలీసుల సాక్షిగా విడదల రజని అనే మహిళను ఎత్తుకెళ్లారని ఆమె ఆరోపించారు. నామినేషన్కు వెళుతున్న వారిని అపహరించడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. అపహరణకు గురైన మహిళలను తక్షణమే ఆమె భర్త వద్దకు చేర్చాలని న్యాయవాది శోభారాణి డిమాండ్ చేశారు.

పోలీసులు వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇలాంటి అరాచకాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. కాగా, ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని గుంటూరు పశ్చిమ స్థానం నుంచి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే పేరుతో ఉన్న మరో మహిళ ఈ స్థానం నుంచే నామినేషన్ వేసేందుకు ప్రయత్నించడం, ఆమె కిడ్నాప్ కు గురైందంటూ భర్త పోలీసులను ఆశ్రయించడం గుంటూరు రాజకీయాలను ఆసక్తికరంగా మార్చింది.

## సర్వమత ప్రార్థనల అనంతరం నామినేషన్ వేసిన తాతయ్య



**జగ్గయ్యపేట (చైతన్యరథం):** పట్టణంలో టీడీపీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ టీడిపి, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ముందుగా బంగారు కొట్ల సెంటర్ వద్ద గల శ్రీ స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కేశినేని శివనాద్ (చిన్ని)తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తాతయ్య నివాసంలో సర్వమత ప్రార్థనలు చేసిన అనంతరం ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలతో భారీ జన సమూహంతో ర్యాలీగా నామినేషన్ వేయుటకు బయలుదేరారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి లభ్యం

- ఎన్నికల ప్రచారంలో బండారు సత్యానందరావు ఆవేదన



**కొత్తపేట (చైతన్యరథం):** ప్రభుత్వ నిర్లక్ష్యంతో వ్యవహరించడం వల్లే యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకొంటుందని నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని గంజాయి, డ్రగ్స్ లాంటి హానికర మైన పదార్థాలను అరికడతామన్నారు. ప్రజాగళం ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం వాడపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపిస్తే పేదలకు ఎంతో లబ్ది చేకూర్చే సూపర్ సిక్స్ పథకాలను ప్రతిఒక్కరికి అందిస్తామని తెలిపారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలని బండారు పిలుపునిచ్చారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాంతమని, ఎన్నికల్లో కూటమ అభ్యర్థులను భారీ మెజారిటో గెలిపించాలని సత్యానందరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇనుమెల్లలో వైసీపీ నేతల దాడి అరాచకం

- ఘటన కారకులు, సూత్రధారులకు కఠినంగా శిక్ష పడేలా చూస్తాం
- ఎస్పీకి ఫిర్యాదు చేసిన లావు శ్రీకృష్ణదేవరాయలు



**నరసరావుపేట (చైతన్యరథం) :** ఈపూరు మండలం, ఇనుమెళ్ళ గ్రామంలో టీడీపీ కార్యకర్తలపై రాళ్లు, ఆయుధాలతో వైసీపీ మూకలు చేసిన దాడి అరాచకం, అన్యాయమని ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు ధ్వజమెత్తారు. బుధవారం సాయంత్రం ఇనిమెళ్ళ గ్రామంలో టీడీపీ కార్యకర్తలపై చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రశాంతంగా ఉన్న పల్నాడులో గొడవలు సృష్టించడం బాధాకరమన్నారు. ఎవరైతే ఈ ఘటనకు పాల్పడ్డారో వారికి, సూత్రధారులకు కఠినంగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఘటనలో గాయపడిన టీడీపీ కార్యకర్తలు సీతారామాంజనేయులు, చలమయ్య, నాగార్జున, నాగేశ్వరరావు, కుమారిని... గురువారం నరసరావుపేట పట్నంలోని నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో అమూల్య హాస్పిటల్‌లో పరామర్శించారు. వారి కుటుంబసభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కారకులపై వెనువెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ బిందుమాధవ్‌కి ఫోన్లో విన్నవించారు. బాధితులకు మంచి వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

# రాష్ట్రానికి పట్టిన పీడ వదిలించుకుందాం... చంద్రబాబుని ముఖ్యమంత్రిగా గెలిపించుకుందాం

: టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్

- రోడ్లపైకి కదిలి వచ్చిన జగ్గయ్యపేట జనశ్రేణి
- కదం తొక్కిన నారీలోకం
- జగ్గయ్యపేటలో చరిత్ర సృష్టించిన తాతయ్య నామినేషన్ ర్యాలీ

**జగ్గయ్యపేట (చైతన్యరథం) :** రాష్ట్రానికి పట్టిన పీడ వదిలించుకుందామని.. చంద్రబాబుని ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని జగ్గయ్యపేటలో తాతయ్య నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లాలో ఇప్పటి వరకు జరిగిన ఎన్డీయే అభ్యర్థుల నామినేషన్స్ వైసీపీ నాయకుల గుండెల్లో వణుకు పుట్టిస్తే, జగ్గయ్యపేటలో శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య నామినేషన్ ర్యాలీకి తరలి వచ్చిన జగ్గయ్యపేట జనశ్రేణిని చూసి తాడేపల్లి ప్యాలెస్‌లోని నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని టీడీపీ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం లో బిజెపి జనసేన బలపరిచిన టీడీపీ అభ్యర్థి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య నామినేషన్ భారీ ర్యాలీగా పట్టణ పురవీధుల్లో వేలాదిగా తరలి వచ్చిన కార్యకర్తల మధ్య సాగింది. శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఇంటిదగ్గర ప్రారంభమైన ర్యాలీ ఎన్టీఆర్ సర్కిల్ కి చేరుకోవడానికి దాదాపు 3 గంటల సమయం పట్టింది. ముక్త్యాల రోడ్ , కన్యాకుమారి పాన్ షాప్ సెంటర్ మొత్తం జనంతో కిక్కిరిసి పోయింది. కులాలు, మతాలకు అతీతంగా ముస్లిం మైనారిటీ మహిళలు కూడా ఈ ర్యాలీలో పాల్గొని తమ మద్దతు తెలియజేశారు. ఈ ర్యాలీలో సగభాగం మహిళలు కనిపించడం విశేషం. బిజెపి జనసేన టిడిపి జెండాలు జగ్గయ్యపేట వీధుల్లో రెపరెప లాడాయి. జగ్గయ్యపేట చరిత్రలోనే మునుపెన్నడు లేని విధంగా ఈ నామినేషన్ ర్యాలీ జరిగిందని ప్రజలు వారి అభిప్రాయాలు వ్యక్తపరిచారు. ఇక ఎన్టీఆర్ సెంటర్లో ప్రజలను ఉద్దేశించి



కేశినేని శివనాథ్ మాట్లాడారు.. ఈ నామినేషన్ ర్యాలీ విజయోత్సవ ర్యాలీని తలపిస్తుందన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీయే అభ్యర్థులకి నామినేషన్‌కి జన సంద్రంలా ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుందని... ప్రజలలో మార్పు మొదలైందని తెలిపారు. కూటమి విజయాన్ని ఎవ్వరు ఆపలేరు. తెలుగుదేశం పార్టీకి తిరుగులేదని తెలియజేశారు. ఎన్టీఆర్ జిల్లాలో ఏడు నియోజక వర్గాలలో ఎన్డీయే అభ్యర్థులను గెలిపించి చంద్రబాబు కానుకగా అందించేందుకు మీరంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ.. జగ్గయ్యపేటలో తాగునీరు సాగునీరు పరిష్కరించడంతోపాటు, టిడ్కో ఇళ్ళు 80 శాతం చంద్రబాబు పూర్తి చేశామని 20 శాతం పనులు వైసీపీ గత ఐదేళ్లుగా చేయలేకపోయింది. 20 శాతం పనులు కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అంద జేస్తామని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్ గెలిస్తే ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదు

- 14వ డివిజన్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో గద్దె అనురాధ

**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్రెడ్డి గెలిస్తే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ను అమలు చేస్తారని, ఈ చట్టం వల్ల ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదని కృష్ణాజిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ అన్నారు.

గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 14వ డివిజన్ పరిధిలోని దర్శిపేట జెండా చెట్టు దగ్గర నుంచి కృష్ణాజిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ, గద్దె రాజేష్, గద్దె క్రాంతికుమార్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జనసేన, బీజేపీలు బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ను, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆమె ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ.. అవినీతి, అరాచక పాలనను జగన్మోహన్రెడ్డి చూపించారన్నారు. ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడతారన్నారు. ప్రజల ఆస్తులకు సంబంధించిన అన్ని ఒరిజినల్ పత్రాలను జగన్ తన దగ్గర పెట్టుకుంటా రన్నారు. ప్రభుత్వ ఆస్తి అయిన సచివాలయాన్ని తాకట్టు పెట్టి రుణం తీసుకున్న జగన్ ప్రజల ఆస్తుల ఏమి చేస్తాడోనని అన్నారు. జగన్ చేస్తున్న మోసపు ఆలోచనలను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. చంద్రబాబు నాయుడు హాయంలో అనేక ఐటీ పరిశ్రమలు వచ్చాయని, యువతకు ఉద్యోగాలు ఉండేవ న్నారు. పేదల ఆకలిని తీర్చే అన్నా క్యాంటీన్లను జగన్మోహన్రెడ్డి తొలగించాడని, ఎంపీగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్ తన సొంత నిధులతో అన్న క్యాంటీలను



నిర్వహించారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో గద్దె రామ్మోహన్ ను మూడో సారి ఎమ్మెల్యేగా, ఎంపీగా కేశినేని శివనాథ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా గద్దె అనురాధ కోరారు.

బీజేపీ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి పోతంశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అత్యధిక మెజార్టీతో గద్దె రామ్మోహన్ మూడో సారి ఎమ్మెల్యేగా ఎన్నిక అవుతారని చెప్పారు. జగన్మోహన్రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో 20 ఏళ్ళు వెనక్కు వెళ్ళిందన్నారు. చదువుకున్న యువతకు ఉద్యోగాలు కల్పించలేని దుస్థితిలో జగన్ ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి జగన్ నెట్టాన్నారు. కేంద్రంలో నరేంద్రమోడి ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకు వెళుతుందని, ఆ విధంగా కేంద్రం సహకారంతో రాష్ట్రం కూడా అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం రావాలన్నారు.

## ఎమ్మెల్యే కొడాలి నానికి మరో బిగ్ షాక్

- వైసీపీ నుంచి ఆగని వలసలు... మరో కీలక నేత టీడీపీలో చేరిక

**గుడివాడ (చైతన్యరథం):** గుడివాడ మండల వైసీపీ కీలక నాయకుడు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ గొర్రె వరలక్ష్మి భర్త, గొర్రె రంగా టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము సమక్షంలో టీడీపీలో చేరారు. గురువారం మోటూరులోని ఆయన స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మండల టీడీపీ




అధ్యక్షుడు వాసే మురళితో కలిసి పార్టీ కండువా కప్పి రంగాను టీడీపీలోకి ఆహ్వానించారు. తనతో ఇంతకాలం నడిచిన తన సహచరులందరూ కూడా పెద్ద ఎత్తున త్వరలో టీడీపీలో చేరబోతున్నారని గొర్రె రంగా తెలిపారు. గుడివాడలో వెనిగండ్ల రాము భారీ మెజార్టీతో గెలవడంలో తన వంతు కృషి చేస్తానని, ప్రజలకు మంచి చేసేందుకు... మంచి వ్యక్తులందరూ అరాచక వైసీపీని వదిలి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. మంచి కమిట్ మెంట్ ఉన్న రంగా లాంటి మంచి వ్యక్తులు, రాక్షసుడును వదిలి తమతో కలిసి నడవడం సంతోషంగా ఉందని నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలో రంగా సేవలను ఉపయోగించుకుంటామని, కొడాలి నాని మోసానికి ఎందరో రాజకీయంగా, వ్యక్తిగతంగా నష్టపోయారని అన్నారు. గుడివాడ అభివృద్ధి కోసం, కులమత వర్గా పార్టీలకు అతీతంగా అనేకమంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తనకు మద్దతు తెలుపుతూ, టీడీపీలో చేరుతుండడం శుభపరిణామన్నారు. భగవంతుని దీవెనలు, ప్రజల ఆశీస్సులతో అహంకారి అయిన కోడాలి నానిని రాజకీయాల్లో నుండి తరిమి కొడతామని, తనను నమ్మి ఆదరించి, అభిమానిస్తున్న గుడివాడ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేలా పనిచేస్తానని వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల గృహ నిర్మాణాల మాటున వైసీపీ నేతల దోపిడీ

- అసమర్థ, అవినీతి ముఖ్యమంత్రి జగన్ పాలనకు వైసీపీ దోచుకున్న సొత్తే నిదర్శనం
- 25లక్షల ఇల్లు కట్టిస్తానన్న జగన్ రెడ్డి ఐదేళ్లలో పాతిక ఇల్లు కూడా నిర్మించలేదు
- టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు

**మైలవరం (చైతన్యరథం):** నిరుపేదల కోసం ఇళ్లు కాదు.. ప్రత్యేకంగా కాలనీలే నిర్మిస్తానని.. ఆర్భాటపు ప్రకటనలు చేసిన జగన్.. నిరుపేదలను అప్పుల పాలు చేసి... వైసీపీ నేతలను మాత్రం కోటీశ్వరులను చేశారని ఏపీ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ధ్వజమెత్తారు. అవినీతి ముఖ్యమంత్రి జగన్... అమలు చేసే ప్రతి స్కీంలోనూ ఓ స్కాం ఉంటుందన్న ఆరోపణలు నిజం చేశారన్నదే ఈ పథకంపై ఉన్న ప్రధాన విమర్శన్నారు. జగనన్న కాలనీలకు భూ సేకరణ పేరుతో వైకాపా



నాయకులు కోట్ల రూపాయలు దోచుకున్నారని, నివాసయోగ్యం కాని ప్రాంతాలను ఎంపిక చేసి...ఇళ్ల స్థలాలు కేటాయించి... వసతులు లేని ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలను చేపట్టారని ఆరోపించారు. 25లక్షల ఇల్లు కట్టిస్తానన్న జగన్‌రెడ్డి ఐదేళ్లలో 25 ఇళ్లు కూడా నిర్మించ లేదన్నారు. చంద్రబాబునాయుడు కట్టిన లక్షలాది టిడ్కో ఇళ్లను మూలన పెట్టారని విమర్శించారు. వైసీపీ పార్టీ మేమే ఇల్లు నిర్మించి ఇస్తామని మోసంచేశారన్నారు. సెంటుపట్టా పేరుతో జేబులు నింపుకున్నారని, వైసీపీ సర్కారు నిర్లక్ష్యంతో కేంద్రం ఇచ్చిన లక్షలాది ఇళ్లు రద్దయ్యాయని ఆరోపించారు. వైసీపీ అసమర్థ పాలనలో ప్రజల ఆదాయం సగానికి పైగా తగ్గితే.. ఖర్చులు మాత్రం మూడు రెట్లు పెరిగాయన్నారు. నిత్యావసరాల ధరలు చుక్కలను అంటుతున్నాయని, పెట్రోల్, డీజిల్, విద్యుత్ ఛార్జీలతో వేలకోట్ల భారం మోపారని ఆరోపణ చేశారు. ధరలు తగ్గాలంటే మే 13న ఫ్యాన్ స్విచ్ ఆఫ్ చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను దోచేసారని విమర్శించారు. జగన్ పండుటాకులతోనూ కన్నీళ్లు పెట్టించారని, ఠంఛనుగా పింఛన్ ఇవ్వకుండా టెన్షన్ పెట్టేస్తున్నారన్నారు.

డీఆర్, పీఆర్సీ బకాయిలు పెట్టేశారు..! క్వాంటం పెన్షన్‌లో కొర్రీలు వేసి.. తినే కంచంలో రాయివేశారన్నారు. వైసీపీ ప్రభుత్వ వైఖరితో రిటైర్డ్ ఉద్యోగుల జీవితాల్లో కల్లోలమయ్యాయని, సకాలంలో పెన్షన్ అందక జీవిత చరమాంకంలో ఇక్కట్లు పడుతున్నారన్నారు. ఐఆర్, డిఆర్, పిఆర్సి బకాయిలు చెల్లించరు. క్వాంటం పెన్షన్ లో కోతవేసి వృద్ధాప్యపు ప్రయోజనాన్ని లాగేసారని విమర్శించారు. రోడ్డు ఎక్కినా పట్టించుకోని వైనం. విశ్రాంత ఉద్యోగులు ప్రయోజనాలు అందాలంటే వైయస్ జగన్ దిగాల్సిందేనంటున్నారు. పరిపాలన చేతకాక ప్రజలను నట్టేట ముంచిన జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

## ఆటోనగర్ అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

- మోటార్ ఫీల్డ్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో పెమ్మసాని



గుంటూరు (చైతన్య రథం): టీడీపీతోనే ఆటోనగర్ అభివృద్ధి సాధ్యమని, గత వైసీపీ ప్రభుత్వంలో ఆటోనగర్ అభివృద్ధిని విస్మరించారని గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఎంతో మంది జీవనోపాధి పొందుతున్న మోటారు వర్కర్లపై ఎమ్మెల్యే ముస్తఫా చిన్న చూపు చూశారని మండిపడ్డారు. గురువారం గుంటూరు ఆటో నగర్‌లో మోటార్ ఫీల్డ్ అసోసియేషన్ వారి ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడు తూ... మౌలిక సదుపాయాలు లేక ఆటోనగర్ వాసులు ఇబ్బందులు పడుతున్నారని, వైసీపీ ప్రభుత్వంలో హామీలు మాత్రం ఇచ్చారు గానీ... వాటిని ఎక్కడ అమలు చేయలేదన్నారు. ముస్లిం, మైనార్టీలను వైసీపీ నాయకులు ఏమాత్రం పట్టించుకోలేదని, గతంలో ముస్లిం మైనారిటీలకు టీడీపీ ప్రభుత్వం అనేక రాజకీయ పదవులు కల్పించిందన్నారు. రాష్టాభివృద్ధి కోసమే బీజేపీతో పొత్తు పెట్టుకున్నామని వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించి కూటమి అభ్యర్థులను గెలిపించాలని పెమ్మసాని కోరారు. కూటమి తూర్పు నియోజకవర్గం అభ్యర్థి నసీర్ మాట్లాడుతూ... ఆటోనగర్ వ్యాపారులకు, మెకానిక్‌లకు అండగా ఉంటామని తెలిపా రు. దుకాణాలు లేని వారికి కొత్తగా దుకాణాలు నిర్మించి ఇస్తామని హామీ ఇద్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు నంబూరు సుభాని, రావి వెంకటరమణ, టీడీపీ నాయకులు షబ్బీర్, ముజీబ్, డేగల ప్రభాకర్, భారత్ రెడ్డి, ఉగ్గిరాల సీతారామయ్య, గౌస్, ఆటోనగర్ నాయ కులు అబ్దుల్లా, ఖలీల్, భాషా, ముకబుల్, ఫిరోజ్ పాల్గొన్నారు.

# గెలుపుతో చరిత్ర సృష్టించబోతున్నాం

- బటన్ నొక్కడం కాదు బతుకులు బాగు చేసే నాయకుడు కావాలి
- రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయం చేసే బాధ్యత కూటమి తీసుకుంటుందన్న వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): బటన్లు నొక్కే నాయకుడు కాదు.. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించి ప్రజల బతుకుల్ని మార్చే నాయకుడు అవసరమని ఎన్డీఏ కూటమి పామర్రు అభ్యర్థి వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. ఈ మేరకు తొట్లవల్లూరు మండలం యాకమూరు, భద్రిరాజుపాలెం, కళ్లంవారిపాలెం, దాగంటిపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి బటన్ నొక్కడం తప్ప.. రాష్ట్రానికి ఇది చేశా. రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజలకు ఉపాధి కల్పించడం కోసం ఈ పరిశ్రమ తెచ్చానని చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నాడన్నారు. ప్రజలేమైనా బిచ్చగాళ్లా అని ప్రశ్నించారు. ప్రజలకు ఉద్యోగం, ఉపాధి కల్పిస్తే.. ప్రభుత్వాలను ప్రజలే నడిపిస్తారు. బటన్లు నొక్కడానికి ముఖ్యమంత్రి అవసరమా అన్నారు. గతంలో చంద్రబాబు పరిశ్రమలు తెచ్చారు. విద్యా సంస్థలు తెచ్చారు. అభివృద్ధి అంటే అది. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమంటే అది అన్నారు. కానీ, జగన్ రెడ్డి వచ్చిన పరిశ్రమలు తరిమేసి బటన్లు నొక్కుతున్నా అని చెప్పి.. ధరలు పెంచి, ఛార్జీలు మోది, పన్నుల వాతలు పెట్టి ప్రజల్ని పీల్చి పిప్పి చేస్తున్నాడు. జగన్ రెడ్డి చేతకానితనంతో విద్య, ఉద్యోగం, ఉపాధి, వ్యవసాయం, పారిశ్రామిక రంగాన్ని తుంగలో తొక్కారు. మరోసారి గెలిస్తే ప్రజల భూముల్ని కూడా కొట్టేయడానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చాడని వివరించారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే ఉపాధ్యాయుల్ని నియమించడానికి తొలి సంతకం అంటుంటే.. జగన్ రెడ్డి వాలంటీర్లను నియమించడానికి తొలి సంతకం అన్నప్పుడే ఎవరి విజన్ ఏంటో ప్రజలకు అర్థమవుతోందన్నారు. ప్రజలు ఓటు వేసే సమయంలో మన భవిష్యత్తు, మన పిల్లల భవిష్యత్తున గుర్తు చేసుకుని ఓటు వేయాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఇంటి వద్దనే ప్రతి ఒక్క పెన్షన్ దారుడికి రూ.4000 అందించనున్నారు. దివ్యాంగులకు రూ.6000 ఇవ్వనున్నారు. మహాశక్తి పథకాలతో మహిళలను అభివృద్ధి బాటలో నడిపించనున్నామన్నారు. మహిళలు ఓటు వేసే సమయంలో ఆలోచించి ఓటు వేయాలని వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు.

## గతంలో ఎన్నడూ చూడని భారీ మెజారిటీతో గెలవబోతున్న సౌమ్య

- విజయవాడ పార్లమెంట్ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)



నందిగామ (చైతన్యరథం): ఉమ్మడి అభ్యర్థులను గెలిపిస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ విజయవాడ పార్లమెంటు కూటమి ఉమ్మడి అభ్యర్థి కేశినేని శివనాథ్ (నాని) పేర్కొన్నారు. గురువారం నందిగామ పట్టణం ముక్కపాటి నగర్ లో కూటమి ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య, ఎంపీ అభ్యర్థి శివనాథ్ (చిన్ని) ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి తిరిగి కరప త్రాలను పంచుతూ టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రచారం దేశారు. చిన్ని మాట్లాడుతూ 9వ వార్డులో ప్రజలు చూపించే ఆదరణ వస్తుంటే భారీ మెజారిటీరి ఈ వార్డు నుంచి రాబోతుందని, గత పది రోజుల నుంచి చూస్తుంటే ఎప్పుడెప్పుడు తెలుగుదేశంలో చేరుదామని వైసిపి నాయకులు ఎదురు చూస్తున్నారన్నారు. నందిగామ నియోజకవర్గం లో కూడా అధికార పార్టీతో ఏకపక్షంగా వ్యవహరిస్తున్న అధికారులు వైఖరి మార్చుకోకపోతే ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. మంచి అధికారుల ఆధ్వర్యంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుగుతాయన్నారు. వైకాపా ఎంపీ అభ్యర్థి కేశినేని నానికి అసలు ఎన్నికల ప్రచారం చేసుకోవటమే రాదని, ఏసీ గదుల్లో కూర్చుంటారు, నానికి ప్రజల స్పందన తెలియదు. మొదట్లో తెలుగుదేశం 60 శాతం ఖాళీ అయిద్ది అన్నారు. తర్వాత 20 శాతం అన్నారు. ఆ తర్వాత బ్యాలెట్ పత్రాలు చూస్తే తెలుస్తుంది అన్నారు. ఇప్పుడు ఓటమి భయంతో మాట్లాడుతున్నారు. చివరికి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. చివరికి సొంత చెల్లెలు పైన ఎన్నికల కమిషన్ కు తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారు. ఆడవారి మీద తప్పుడు కేసులు పెడుతున్నారంటే ఏ దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్నాడో తెలుసుకోవాలి. కుటుంబ సభ్యుల పైన తప్పుడు ఫిర్యాదులు చేస్తూ కేసులు పెట్టిస్తున్నారు. ఇప్పటివరకు వైకాపా నాయకుల దౌర్జన్యాలకు భయపడి మౌనంగా ఉన్నారని, ఇప్పుడు అంతా బయటకు వస్తున్నారన్నారు. నందిగామలో తంగిరాల సౌమ్య భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని స్పష్టం చేశారు.

## ప్రజల ప్రేమాభిమానాలు జీవితాంతం గుండెల్లో పెట్టుకుంటాను

- నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్



మైలవరం (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజలు చూపించిన ప్రేమ, అభిమానం జీవితాంతం గుండెల్లో పెట్టుకుంటానని మైలవరం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మైలవరం పట్టణంలో ఎమ్మెల్యే కేపీ పర్యటించారు. ఆయనకు మహిళలు హారతులు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా టీడీపీ కూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోసం టీడీపీ మహాకూటమికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు మార్పు కోరుకొంటున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల కోసం నిండు మనసుతో పని చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒడిదుడుకుల్లో ఉందన్నారు. అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. విద్య, వైద్య, ఉపాధి అవకాశాల్లో వెనుకబడిపోయిందన్నారు. అందరూ సైకిల్ గుర్తుకు ఓట్ల వేయాలని విజ్ఞప్తి చేశారు. సూపర్ సిక్స్ పథకాల గురించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

- శివారు కాలనీల మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి : గళ్ళా మాధవి



(చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధితో పాటు, వెనుకబడిన శివారుకాలనిలను పైలెట్ ప్రాజెక్టుల కింద వేగంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుంటున్నట్లు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి గల్లా మాధవి తెలిపారు. గురువారం గుంటూరు 45వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 18వ డివిజన్‌లోని పలు కాలనీలకు చెందిన మహిళా వైసీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున గళ్ళా మాధవి సమక్షములో టీడీపీ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన మహిళలు మాట్లాడుతూ... తమకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలతో పాటు, అభివృద్ధి కూడా కావాలని, తమ కాలనీలో అభివృద్ధి అనే మాటే లేకుండా పోయిందని వాపోయారు. డ్రైనేజీ వ్యవస్థ కూడా లేదని, దీంతో రోగాలు ప్రబలుతున్నాయని, అక్కడ తమ ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోయిందన్నారు. నగరమంతా డయేరియా ప్రబలిన కూడా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమాన్ని అందించే సత్తా చంద్రబాబు నాయుడుకే ఉందన్న నమ్మకంతోనే తాము పార్టీలో చేరినట్లు మహిళలు తెలిపారు.

గళ్ళా మాధవి మాట్లాడుతూ... నగరాన్ని గుంతలు మాయం చేసి, దీనికి టీడీపీ కారణం అంటూ గత సంవత్సరాలు అధికార పార్టీ నాయకులు గడిపేశారని, ఇప్పుడు కూడా రోడ్లు వేయలేక, గుంతలు పూడ్చలేక తమను ప్రశ్నించిన వారిపై కొంత మంది వైసీపీ కార్పొరేటర్లు ఇష్టానుసారం నోళ్లు పారేసుకుంటున్నారని అన్నారు. వైసీపీ దౌర్జన్యాలకు కాలం చెల్లిందని, ఇక మిగిలింది 15రోజులేనని వచ్చే ఎన్నికల్లో వైసీపీకి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

## ప్రజలకు ఎంతో మేలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలు

- అమలాపురంలో అయితాబత్తుల ఆనందరావు ఎన్నికల ప్రచారం



అమలాపురం (చైతన్యరథం): ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను ఉమ్మడి అభ్యర్థి అయితా బత్తుల ఆనందరావు కోరారు. ఈ మేరకు గురువారం అమలాపురం పట్టణంలోని 15,16,17 వార్డులలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు తిక్కిరెడ్డి నేతాజీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. టీడీపీ మినీ మేనిఫెస్టోలో పేర్కొన్న సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా సర్వనాశమైందన్నారు. దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీప పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని అయితా బత్తుల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


దగా దీవెన
ఏటా ఇరవైవేలు-రెండు విడతల
వసతి దీవెన అని అన్నాడు
నాలుగేళ్ల (2019-2023) పాటు
ఒక్క విడత విదిల్చాడు
ప్రభుత్వబాలుర గృహము
GOVT. CHILDREN HOME FOR BOYS
ELURU.
మహిళా వసతి గృహము
2023-24 అదీ లేదు